WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 28, 2024 | సంపుటి - 20 | సంచిక 227 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## కూలుతున్న నిర్మాణాలకు కెసిఆర్ సమాధానం చెప్పాలి



- గెలిచిన వెంటనే పత్తిపాక రిజర్వాయర్ హామీ ఇచ్చాను
- విస్మరిస్తే 2018 లో పోటీలో ఉండనని చెప్పాను
- నిండు మనసుతో దీవించి గడ్డం వంశీని గెలిపించండి

వివరాలు 2లో..



## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

మూడోసారి మోడీనే గెలిపించాలి

పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

వివరాలు 2లో..

## కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

- వివరాలు తెలుసుకోవాలంటే చెబుతారు
- కొన్ని విషయాల్లో మోడీని నమ్మి మోసపోయాం
- అనవసరంగా నోట్ల రద్దుకు మద్దతు ఇచ్చాం
- బిఆర్ఎస్ 8నుంచి 9 సీట్లు సాధిస్తుంది
- మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్ వెల్లడి



వివరాలు 2లో..

## నవరత్నాల పేరుతో నవ మోసాలు

02

- నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ

## ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

04

- మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలం లోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు.



# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

పూర్తి హిందూ రాజ్యాంగా మార్చే కుయుక్తులు

## 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర

- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్

అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది.

తరువాయి 2లో..

హైదరాబాద్ ,ఏప్రిల్27(నినాదం):

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.





## కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం పోటీ నుంచి విరమణ

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

బిజెపిని ఢీకొనేందుకు కలసి పోరాడాలని నిర్ణయం

సిఎం రేవంత్‌తో భేటీలో తమ్మినేని సీతారాం చర్చలు

హైదరాబాద్, (నినాదం):

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్య నేతలతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం సీఎం రేవంత్‌ని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

తరువాయి 2లో..

## సోషల్ మీడియాలోకి కెసిఆర్

తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందని ట్వీట్

హైదరాబాద్(నినాదం): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలోకి ప్రవేశించారు. శనివారమే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం



మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంటు పోయింది. ప్రతిరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి అని కేసీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# జలమండలిలో అవినీతి జలగలు

హఫీజ్ పేట్‌లో విపరీతం • లంచమిస్తేనే నల్లా కనెక్షన్





- జాడలేని విజిలెన్స్ అధికారులు

ఎండాకాలం వచ్చిందంటే చాలు నగరంలో నీటి కటకట మొదలవుతుంది. చాలా ప్రాంతాల్లో నీళ్ల కోసం జనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. వాటర్ ట్యాంకర్ల మీదనే ఆధారపడాల్సి వస్తుంది. వాటిని కూడా బుక్ చేసుకుని ఎప్పుడు వస్తాయా అని వేచి చూడక తప్పదు. దీంతో కొత్తగా ఇంటి నిర్మాణాలు చేసుకునే వారు ముందస్తుగా బోర్లు వేసుకోవడంతో పాటు నల్లా కనెక్షన్ కోసం కూడా దరఖాస్తు చేసుకుంటూ ఉంటారు. ఇదే అదునుగా భావిస్తున్న వాటర్ వర్క్స్ సిబ్బంది అందినకాడికి దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

02

శేరిలింగంపల్లి ఏప్రిల్ 27 (నినాదం):

వాటర్ కనెక్షన్ కు దరఖాస్తు వచ్చిందంటే చాలు సిబ్బంది పంట పండుతుందని, ఇక్కడే వాటర్ వర్క్స్ సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, అన్నీ తామై వ్యవహరిస్తూ జీబీ కాంట్రాక్టర్లతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వర్క్ ఇన్స్పెక్టర్లు, జీబీ కాంట్రాక్టర్ల సహాయంతో ఇదంతా చేస్తున్నారని, ఈ ఇద్దరు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నట్లు సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

### వర్క్ ఇన్స్పెక్టర్ల కనుసన్నల్లో అక్రమాలు..

హఫీజ్ పేట్ జలమండలి సెక్షన్ లోని పలు సబ్ సెక్షన్ లలో పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ల తీరుపై చాలా కాలంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నల్లా కనెక్షన్స్ కోసం వచ్చే వినియోగదారుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని, పాత కనెక్షన్ స్థానంలో కొత్తది ఇచ్చేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే కొత్త కనెక్షన్ కు కూడా భారీగా దండుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.

- త్వరలో కాంగ్రెస్‌పై ప్రజల తిరుగుబాటు
- ఎన్నికల ప్రచారంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్

# ఉద్యోగాల పేరుతో మోసం

## కాంగ్రెస్, బిజెపిలకు ఎందుకు ఓటేయాలి




రామకృష్ణాపూర్, (నినాదం):

అనేక హామీలిచ్చి, ప్రజలందరినీ నమ్మించి మొన్నటి అసెంబ్లీలో కాంగ్రెస్ గెలిచిందని, త్వరలోనే ఆ పార్టీపై ప్రజల తిరుగుబాటు తప్పదని టిఆర్ఎస్ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, మాజీ మంత్రి , ప్రస్తుత పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ లు అన్నారు. అలాగే పదేళ్లుగా బిజెపి దేశ ప్రజలకు గాని తెలంగాణకు కానీ పెద్దగా చేసిందేమీ లేదని, ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని వారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలో ప్రజలంతా ఆలోచించుకోవాలని వారు పిలుపునిచ్చారు. గడచిన పదేళ్లలో భారత రాష్ట్ర సమితి తెలంగాణలో చేసిన అభివృద్ధి త్వరలోనే ప్రజలు గుర్తిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోల్ బెల్ట్ లో, రామకృష్ణాపూర్ లో ప్రచారం నిర్వహించారు. ఉదయం సింగరేణి బొగ్గు గనుల పై కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అలాగే రామకృష్ణాపూర్ లోని ప్రధాన కూడలైన బిజోన్ సెంటర్, రాజీవ్ చౌక్, సూపర్ బజార్, రామాలయం తదితర ప్రాంతాలలో ఓటర్లను కలుసుకున్నారు. అనంతరం పట్టణ టిఆర్ఎస్ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య ఇంట్లో మీడియా సమావేశం నిర్వహించారు.

తరువాయి 2లో..





## కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం
# పోటీ నుంచి విరమణ

**మొదటిపేజీ తరువాయి**

బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు.భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడిరచేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్దత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్: కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉదెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 8 నుంచి 9 సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొంచం గట్టిగా ప్రయత్నిస్తే 12 సీట్లు గెలుస్తామని కేటీఆర్ చెప్పారు. ఓట్లు వేయకుంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తేస్తానని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి చాలా తెలివైనోడని, కావాలనే ఈటలను మునగ చెట్టు ఎక్కించారని అన్నారు. ఈటల రాజేందర్ ను ఇప్పటి వరకు రెండు సార్లు ఓడిరచామని, మూడో సారి కూడా ఓడిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఓడిపోతున్నామని అర్థమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉదెర పథకాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ లీడర్ల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వాళ్లు మళ్లీ వస్తామన్నా తమ పార్టీలోకి రానివ్వబోమని చెప్పారు. ఏపీలో తమకున్న సమాచారం మేరకు వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతున్నదని అన్నారు. హరీశ్ రావు రాజీనామా సవాల్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఒట్లు ప్రమాణాలు కాదని సవాల్ ను స్వీకరించాలని అన్నారు. దమ్ముంటే హరీశ్‌రావు సవాల్‌కు రేవంత్ రెడ్డి స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు.. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోసం పార్ట్`1 జరిగింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మోసం పార్ట్ `2 కొనసాగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడు. నేతి బీరకాయలో నెయ్యి ఉండని తీరుగానే రేవంత్ రెడ్డి మాటల్లో నిజాయితీ ఉండదు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన పార్టీకే రేవంత్ రెడ్డి కట్టుబడి లేడు. ఆయన ఏ సవాల్‌కు కట్టుబడి ఉన్నాడో చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మాకు రాజకీయ ప్రత్యర్థులే. ఈ రెండు పార్టీలు చేసిన ద్రోహానికి దేశానికి ఎంతో నష్టం జరిగింది. అందుకే కాంగ్రెస్, బీజేపీలను తిరస్కరించి ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. కాంగ్రెస్‌కు బీజేపీని ఎదుర్కొనే శక్తి లేదు బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉంది. బీజేపీని ఎదుర్కొనే శక్తి లేకనే రాహుల్ గాంధీ ఉత్తర భారతదేశం నుంచి కేరళకు పారిపోయిండు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఒత్తిడి చేసిన ఎదుర్కొని బీజేపీని తట్టుకుంటున్నది ప్రాంతీయ శక్తులే. ఒకనాడు ఎన్టీ రామారావు భారతదేశం అనే పార్టీ పెట్టాలనుకున్నాడు. కానీ ఆయన శిష్యుడు కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టాడు. ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో అయినా విస్తరించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. ప్రస్తుతానికి తెలంగాణలో పూర్వ వైభవం సంతరించుకోవటానికి కష్టపడుతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

పోరుబందర్:

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

## పివిని ప్రధానిని చేసిన ఘనత సోనియాదే

**ఆమెకు అవకాశం వచ్చినా వదులుకున్నారు**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

హైదరాబాద్ : దివంగత పీవీ నర్సింహారావుని ప్రధానిని చేసింది సోనియాగాంధీనే అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఆనాడు పివిని పిలిచి ప్రధాని చేసిందని గుర్తు చేశారు. సోనియాగాంధీ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారని వివరించారు. ప్రధాని కావాలనుకుంటే రెండు సార్లు అయ్యేవారని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ ని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్క్రిప్ట్ లీడర్ అని.. ఆయనకు హిందూ సాంప్రదాయం గురించి ఏమాత్రం తెలియదని జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్రాల అధ్యక్షులు అందరూ డమ్మిలేనని విమర్శించారు. ఎల్కే అద్వానీ భిక్షతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని చెప్పారు. శనివారం గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కుటుంబమని తెలిపారు. ఉపాధి హామీ పథకం అంటే గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అక్షయ పాత్ర లాంటిదని చెప్పుకొచ్చారు. గ్రామీణ అభివృద్ధి కోసం యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డమైన కండీషన్లు పెట్టి ఈ పథకాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ నిరుపేదలకు శాపంగా మారారని మండిపడ్డారు.

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

**మొదటిపేజీ తరువాయి**

శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడిరట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు.

'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది..



అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

## కూలుతున్న నిర్మాణాలకు కెసిఆర్ సమాధానం చెప్పాలి




పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27(నినాదం న్యూస్) :

చిన్నపాటి గాలిగే కూలిపోతున్న నిర్మాణాలకు గత ప్రభుత్వ బాధ్యులు సమాధానం చెప్పాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి మంత్రి శనివారం మంథని నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ట్రైలర్ మాత్రమే చూపిందని, మున్ముందు పూర్తిస్థాయిలో 70 ఎం ఎం సినిమా చూపిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో అభ్యర్థి గడ్డం వంశీ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు దేవాలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మానేరు వాగులో కూలిన వంతెనను సందర్శించారు. మచ్చుపేట, పోతారం, మైదంబండ గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి దుద్దిళ్ళ ప్రసంగించారు. ప్రజలంతా గడ్డం వంశీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మొదటి దఫాలో స్థలం ఉండి ఇల్లు లేని వారికి, రెండో దఫాలో ఇళ్ల నిర్మాణానికి భూ సేకరణ చేపడతామన్నారు. అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆయన మరోసారి ధీమా వ్యక్తం చేసారు. మానేరు వాగు పై నిర్మించిన వంతెన కూలిపోయిన విషయంలో కెసిఆర్ సమాధానం చెప్పాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. ఎవరి పని వారు చేస్తేనే చక్కటి ఫలితం ఉంటుందని సూచించారు. మానేరు వంతెన నిర్మాణం నాసిరకం పనులతో చేపట్టారని, వంతెన నిర్మాణంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. లక్ష కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయినట్లే ఓడేడు మానేరు వాగు లో నిర్మించిన వంతెన సైతం గాలికి పడి పోయిందన్నారు. వంతెన కూలిన ఘటనలో ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, సంబంధిత కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు మండలానికి విచ్చేసిన మంత్రి , పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కి ముత్తారం ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.



## నవరత్నాల పేరుతో
# నవ మోసాలు

నెల్లూరు: నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ నవరత్నాలు.. నవమోసాలు అయ్యాయని దుయ్యబట్టారు. 'గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు. కోడి కత్తి కేసులోనూ ఇలాంటి ఆరోపణలే చేశారు. బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామని జగన్ అనుకున్నారు. అందరూ హేళన చేయడంతో ఇవాళ బ్యాండేజ్ తీసేశారు. గాయం కపడిరదా?' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జన సంద్రంగా మారింది.కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఉద్యోగాలు ఇస్తామనే హామీ వైకాపా మేనిఫెస్టోలో లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే తొలి సంతకం డీఎస్సీ పైనే. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం చేస్తా. తల్లికి వందనం కింద ప్రతి పిల్లవాడికి ఏటా రూ.15 వేలు ఇస్తా. ఆత్మకూరు సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. వచ్చే ఎన్నికల్లో మీ జీవితాలు మార్చే బటన్ నొక్కండి. రాష్ట్రంలో దొంగలు పడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఈ ఎన్నికలు మన భవిష్యత్‌ను మార్చబోతున్నాయి. మేం వస్తే అభివృద్ధి.. వైకాపా వస్తే అరాచకం. మా పాలన స్వర్ణయుగం.. వైకాపా పాలన రాతియుగం. సీఎం జగన్ ఇవాళ చేతులెత్తేశారు. వైకాపా మేనిఫెస్టోతో పోలిస్తే.. మా మేనిఫెస్టో సూపర్ సక్సెస్. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు. వైకాపా మేనిఫెస్టోలో రైతులకు ఏమీ చెప్పని దుర్మార్గుడు జగన్. తమ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. అందులో హామీలను నెరవేర్చారా?మద్య నిషేదం చేస్తానన్న హామీ ఏమైంది? స్వార్థం కోసం మహిళల తాళిబొట్లు తెంపేసిన వ్యక్తి జగన్' అని చంద్రబాబు విమర్శించారు.

# ఉద్యోగాల పేరుతో మోసం

**మొదటిపేజీ తరువాయి**

ప్రచారంలో ఈశ్వర్ చాలా సాదాసీదాగా కనిపించారు. రాజీవ్ చౌక్ లోని కుళాయి వద్ద మంచినీళ్లు తాగి సేద తీరారు. అందర్నీ పలకరిస్తూ, తాను గతంలో సింగరేణి కార్మికుడినేనని, ఆ తర్వాత ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, ఇప్పుడు కేసీఆర్ చలవతో పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్నానని, తన అనుభవాన్ని గుర్తించి ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. తాను గెలిస్తే సింగరేణి ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేయగలనని అన్నారు.

**మీడియా సమావేశంలో...**

ఇక మీడియా సమావేశంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్ లు సుదీర్ఘంగా మాట్లాడారు. కాంగ్రెస్ బిజెపి పై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ పై, వంశీ తండ్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పై అలాగే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి గడచిన నాలుగు నెలలుగా ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్త హామీలతో ప్రజలను మభ్య పెడుతోందన్నారు.

జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తున్నందుకు ఓటేయాలా..? పెన్షన్ 4000 రూపాయలకు పెంచినందుకు ఓటేయాలా..? కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం అదనంగా ఇస్తున్నందుకు ఓటేయాలా ...? ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ది కుటుంబ పాలన విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో వివేక్, వినోద్ ఇద్దరికి ఎమ్మెల్యేలు ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వివేక్ కొడుకుకు టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన, రాచరిక పాలన కాదా అని ప్రశ్నించారు. దేశం



మొత్తం ఫ్యాక్టరీలు పెట్టిన వివేక్ కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎందుకు పెట్టలేదు? మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం యువకులకు 45 వేల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. చెన్నూరు మేనిఫెస్టోలో చెప్పిన అగ్రికల్చర్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఫ్యాక్టరీల ఏర్పాటు ఏమయ్యాయో యువత అడగాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేయబడిన స్పెషల్ డెవలప్మెంట్ నిధుల జీవోలని ఆపి పనులు నిలిపివేశారు. 1658 కోట్లతో ఏర్పాటు చేయనున్న చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని ఆరోపించారు. వివేక్ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధిని అటకెక్కించి తన కొడుక్కి ఎంపీ టికెట్ ఇప్పించుకుని లబ్ధి చేకూర్చుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ కి, రేవంత్ రెడ్డికి వందల కోట్లు ఇచ్చి తన కొడుక్కి ఎంపీ టికెట్ తెచ్చుకున్న వివేక్ చెన్నూరు అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎన్నో గొప్ప, గొప్ప పదవులు అనుభవించిన దళిత నాయకులు, కేంద్ర మంత్రులుగా పని చేసిన ఏ దళిత నాయకులు కూడా సంపాదించని వేల కోట్లు వివేక్ కుటుంబ సభ్యులు ఎలా సంపాదించారో ప్రజలు అర్థం చేసుకోవాలని వారు కోరారు. రాజకీయాల్లో నిలకడ, నిబద్దత లేని రాజకీయ నాయకులు వివేక్ కుటుంబ సభ్యులు. చివరి వరకి కాంగ్రెస్ లోనే కొనసాగుతామని మాట ఇవ్వగలరా అంటూ ప్రశ్నించారు. వారి ఆస్తులను కాపాడుకోవడం కోసం, వ్యాపారాలు చేసుకోవడం కోసం మాత్రమే రాజకీయాలను వాడుకుంటారు తప్ప ప్రజలకు ఏమి చేయరని అన్నారు. ఇక బసంత్ నగర్ లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని బిజెపి కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని వారు వివరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సింగరేణి గనులను సింగరేణి కి కేటాయించకుండా వేలంపాటలో పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పారన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గెలవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెచ్చి అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా టిఆర్ఎస్ కు భారీగా ఎంపీ సీట్లు గెలవాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తించి బిఆర్ఎస్ కు ఓటేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, క్యాతనపల్లి మున్సిపల్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, ముఖ్య నాయకులు సుదర్శన్ గౌడ్, డాక్టర్ రాజా రమేష్, జాడి శ్రీనివాస్, కార్మిక నాయకులు బి సంపత్, రాముడి కుమార్, పోగుల మల్లయ్య, జిలకర మహేష్, అలుగల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో అవినీతి జలగలు

**మొదటిపేజీ తరువాయి**

వినియోగదారుల నుండి ఫీజుబిలిటి చార్జెస్ కట్టించుకున్న తదుపరి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. అయినా ఇటీవల ఓ వర్క్ ఇన్స్పెక్టర్ ఒక ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చే విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వినియోగదారుడి వద్ద యాభై వేలకు బేరం కుదుర్చుకుని ముందుగా ముప్పై వేలు తీసుకుని నల్లా కనెక్షన్ ఇచ్చారని, ఆ తర్వాత వినియోగదారుడు ఇరవై వేలు ఇవ్వక పోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అక్రమ నల్లా కనెక్షన్ల విషయంలో కొందరు వర్క్ ఇన్స్పెక్టర్లు చేస్తున్న అక్రమాల వల్ల హెచ్ ఎండబ్ల్యూఎస్ ఆదాయానికి భారీగా గండి పడుతుందని, ఈ విషయాలు తెలిసినా డివిజనల్ మేనేజర్లు చర్యలు తీసుకునేందుకు వెనకా ముందాడుతున్నారని జలమండలిలో పనిచేసే సిబ్బందే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### జీబీ కాంట్రాక్టర్ల అత్యుత్సాహం

వినియోగదారులకు కొత్తగా నీటి కనెక్షన్లు ఇచ్చేందుకు జలమండలి ఆధ్వర్యంలో వందలాదిమంది జీబీ కాంట్రాక్టర్లు పనిచేస్తూ ఉన్నారు. వీరే నీటి కనెక్షన్స్ ఇస్తూ ఉంటారు. అధికారుల సూచనల మేరకు వీరు పనిచేయాల్సి ఉంటుంది. అయితే కొందరు కాంట్రాక్టర్లు వర్క్ ఇన్స్పెక్టర్ల అండదండలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఇంటి పత్రాలలో ఉన్న స్థల నిర్మాణానికి అనుగుణంగా కనెక్షన్ ఇవ్వకుండా ఇల్లీగల నిర్మాణాలు ఉన్నప్పటికి వాటర్ పైప్ దయా పెంచి ఇస్తున్నారని, కొందరికి వీరే రాత్రికి రాత్రి కనెక్షన్లు ఇస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అంతేగాక డొమెస్టిక్ కనెక్షన్ ల స్థానంలో మల్టీపర్పస్ కనెక్షన్స్ లు ఇస్తున్నారని, ఈ విషయంలో కూడా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా జీబీ కాంట్రాక్టర్లకు వర్క్ ఇన్స్పెక్టర్లు వంతపాడుతున్నారని, హాఫీజ్ పేట్ పరిధిలోని పలు సెక్షన్లలో ఇలాంటివి చాలానే జరిగాయని తెలుస్తుంది.

### విజిలెన్స్ అధికారులు ఎక్కడ

దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలలో జరిగే




పనులకు సంబంధించి విజిలెన్స్ టీమ్ ఎప్పటికప్పుడు విచారణ చేస్తుంది. అదే మాదిరిగా జలమండలిలో కూడా విజిలెన్స్ డిపార్ట్మెంట్ ఉన్నప్పటికి ఎప్పుడో కానీ వారు జలమండలిలో జరుగుతున్న అక్రమాలకు సంబంధించి విచారణ జరిపిన దాఖలాలు దాదాపు కనబడవు. గతంలో అక్రమ నల్లా కనెక్షన్లపై ముమ్మర తనిఖీలు చేసిన విజిలెన్స్ టీమ్ తదనంతరం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. హాఫీజ్ పేట్ సెక్షన్ పరిధిలో ఇంత జరుగుతున్నా విజిలెన్స్ అధికారులు చూసీచూడనట్టు ఉండడం వెనక ఆంతర్యం ఏంటన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ నల్లా కనెక్షన్ల విషయంలో విజిలెన్స్ టీమ్, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని సీపీఎం నాయకులు కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. అక్రమ నల్లా కనెక్షన్లు, సిబ్బంది తీరుపై గతంలో ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు చేశామని, అయినా అధికారులు స్పందించడం లేదని, దీన్నిబట్టి చూస్తే ఈ అక్రమాల వెనక అధికారుల హస్తం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ బాధ్యులు, సభ్యులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్' బాధ్యులు, సభ్యులు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షక వర్గాల శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన శ్రామిక్ న్యాయ్ విప్లవాత్మకమైనదని అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ విజయానికి అంతా ఏకమై ముందుకు సాగుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, చైర్మన్ రామినేని శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ బారి, జనరల్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, ట్రెసరర్ గణేష్ యాదవ్, ముఖ్య సలహాదారు ఆవుల రామారావు, జాయింట్ సెక్రటరీ షకీల్ అహ్మద్ ( గోరా భాయ్), గడ్డం యుగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు బంద్ మళ్ళీ షురూ

- అధికారులు తనిఖీలు చేసినప్పుడు మరుసటి రెండు రోజులు బంద్, తర్వాత మళ్లీ యధావిధి
- నిలువరించాలని కోరుతున్న గ్రామ ప్రజలు - అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి దందా



**కోదాడ, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** గ్రామాలలో ఊర చెరువులు మట్టి దళారుల చేతిలో ఆగమవుతున్నాయి. రైతుల పేరు చెప్పి మట్టిని తోడుతూ బయట ప్రైవేటు పనులకు అమ్ముకుంటూ ఘనంగా లాభాలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పత్రికలో వార్తలు వచ్చిన అధికారుల తనిఖీలు చేసిన ఆ రెండు మూడు రోజులు బంద్ చేసి మళ్లీ యధా రాజా తథా ప్రజా అన్న విధంగా మారింది. అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ఈ అక్రమ మట్టి దందాను అరికట్టడంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మట్టి గుత్తేదారు ప్రతి సంవత్సరం మట్టిని అక్రమంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలిస్తున్నట్లు చెబుతున్నారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నీళ్లు లేక చెరువు ఎండిపోవడంతో చెరువు మట్టిని రైతుల పేరు చెబుతూ గ్రామంలోని ఆవాసాలకు కూడా విక్రయిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో మత్స్యకారులకు జీవనాధారమైన చెరువు ఎండిపోవడంతో చెరువులో పెద్దపెద్ద బావులు తోముతూ మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అడ్డుకున్న యువకులను దుర్భాషలాడుతున్నారని గ్రామంలోని యువకులు ఆరోపిస్తున్నారు. ఈ మట్టి తోలకాలలో మండలానికి చెందిన పెద్ద ప్రజాప్రతినిధి పాత్ర ఉన్నట్టు చర్చించుకుంటున్నారు ప్రతిరోజు నాలుగు జెసిబి లతో 40 ట్రాక్టర్లతో మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు గ్రామాల గ్రామంలో రోడ్లమీద ట్రాక్టర్లు మట్టితో హై స్పీడ్ తో పోతూ ఉంటే జనసంచారానికి కూడా ఇబ్బంది కలుగుతున్నట్లు పశువులు మేకల సంచారానికి కూడా ఇబ్బందిగా పరిణమించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని చెబుతున్నారు కలెక్టర్ ఆదేశాలను కూడా పక్కన పెట్టినట్లు ఎన్ఎస్పీ అధికారులు అంటీ ముట్టినట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామంలోకి లస్కర్ వర్క్ ఇన్స్పెక్టర్ వచ్చినప్పటికీ చుట్టం చూపుగా వచ్చి వెళ్తున్నట్లు చర్చించుకుంటున్నారు

**ఆక్రమణ గురవుతున్న చెరువు...** ఇదిలా ఉండగా చెరువు పక్కన ఉన్న రైతులు చెరువును ఆక్రమిస్తున్నట్లు మత్స్యకారులు పలుమార్లు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని , మట్టి తవ్వవద్దని గుత్తేదారునికి పలుమార్లు చెప్పినప్పటికీ మీరు చేసేది చేసుకోండి అని చెప్పడం విడ్డూరం. .దీనిపై గ్రామంలో వ్యక్తులు మండల స్థాయి ప్రజాప్రతినిధులకి ఇట్టి విషయాన్ని చేరవేసినప్పటికీ వారు కూడా పట్టించుకోక పోవడం తో మత్స్య సహకార సభ్యులకు కొంతవరకు నష్టం వాటిలిందని వాపోతున్నారు.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS AT HYDERABAD
OS No. 1495 of 2024
Between:
RAVULA KARTHIK RAGOTHAM
... Plaintiffs

AND

THE TAHSILDAR, KHAIRTABAD, MANDAL, HYDERABAD DISTRICT, ALL CONCERN
...Defendants

To
All Concerned

Take notice that the Plaintiffs have filed O. S. No. 1495 of 2024 against The Tahsildar, Khairtabad, Mandal, Hyderabad, and All concerned on the file of the V Junior civil judge, city civil courts at Hyderabad to declare the plaintiff isthe legal heirs of the Late Ravula Raghothamwho was the father of the plaintiff.


The said O. S. No. 1495 of 2024 is posted on 08-05-2024, for hearing. If any person(s) or have any objections to declaring the plaintiff isthe legal heir of the said late Ravula Raghothamdirect to appear before the said court on 08-05-2024, at 10.30 A.M. either personally or through an advocate, failing which matter will be decided on merits expertis.

(BY ORDER OF THE COURT)
Sd/-
T.L.MURALIMOHAN
Advocate,
Flat No.109 Ist floor,
Amruth Akash Apartment Lingojiguda
Saroornagar Ranga Reddy district -35
9848666725

## పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం

# మనమందరం కృషి చేయాలి

### పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ ప్రచారం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** వచ్చే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి భారీ బైక్ ర్యాలీగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మల్కాజ్ గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, సుంటిరడ్డి పున్నారెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సప్తపది గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి సునీత మహేందర్ రెడ్డి అని, భారీ మెజారిటీతో పట్నం సునీత మహేందర్ రెడ్డిని సమిష్టిగా సమన్వయంతో గెలిపించుకోవాలని సూచించారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం మనమందరం కృషి చేయాలని,ఇంటింటికీ రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,కోలన్ శ్రీనివాస్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, గౌరవ కార్పొరేటర్లు చిట్ల దివాకర్,సురేష్ రెడ్డి,ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ,కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్,ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,వాణి స్టీఫెన్ పాల్,జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫీయా బేగం, నిజాంపేట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా,మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్,మైనారిటీ అధ్యక్షులు అంజద్,గిరిజన నాయకులు రాంచందర్ నాయక్,యువ నాయకులు కోలన్ బాల్రెడ్డి, ఆయా డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, యువ నాయకులు,వివిధ సామాజిక వర్గాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (SBI)
స్ట్రెస్ట్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (ఎస్ఏఎంబి-2), హైదరాబాద్

| | |
|---|---|
| అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ రవి శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మొబైల్ నెం. 9867969417, ల్యాండ్ లైన్ నెం. (ఆఫీస్): 040-23147107, ఇ-మెయిల్ ఐడి: ravi.prasad4@sbi.co.in | బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డోర్ నెం. 3-4-1013/ఎ, 1వ అంతస్తు, సిఎసి, టిఎస్ఆర్‌టిసి బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్. టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఫ్యాక్స్ నెం. 040-29807791, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in |

No. SBI/SAMB-II/HYD/SARFAESI/ తేది: 19.04.2024

అనుబంధము-4 ఎ - (రూల్ 8(6) & 9(1)లోని నిబంధనలను చూడుము)

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)తో చదవబడుతూ స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు భౌతికముగా స్వాధీనము చేసుకున్నారు. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము తేది: 18.04.2024 నాటికి రూ. 61,18,92,153.66 (రూపాయలు అరవై ఒక్క కోట్ల పద్దెనిమిది లక్షల తొంభై రెండు వేల నూట యాభై మూడు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాలతో వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అదే" "ఏది ఎలా ఉందో అది అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అది మొత్తం" ప్రాతిపదికన తేది: 16.05.2024న అమ్మబడును.

**రుణగ్రహీత:** మెస్సర్స్ సూపర్ అగ్రి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3-4-756/1, ఫ్లాట్ నెం. 402, శ్రీ సాయి రాఘవేంద్ర రెసిడెన్సీ, భక్తాపూర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500027.

**హామీదారులు/తనఖాదారులు:** 1) శ్రీ ఎస్. రవి శ్రీనివాస్, తండ్రి: శ్రీ ఎస్. కోదండ రామారావు, 3-7-230, 1వ అంతస్తు, విక్రమ్‌పురి కాలనీ, సికింద్రాబాద్-500009. 2) శ్రీమతి గీత కుమారి, భర్త: శ్రీ ఎస్. రవి శ్రీనివాస్, 3-7-230, 1వ అంతస్తు, విక్రమ్‌పురి కాలనీ, సికింద్రాబాద్-500009.

ఆస్తి వివరణ

**ఆస్తి నెం. 1:** హైదరాబాద్-500073, శ్రీనగర్ కాలనీ వద్ద ప్లాట్ నెం. 144లో ఎంసిహెచ్ నెం. 8-3-1053గా గల "ఆకాష్ గంగ కాంప్లెక్స్"లోని 5వ అంతస్తులో 4500 చ॥అ॥ల (ఒక్కొక్క యూనిట్ 750 చ॥అ॥లు గలవి) విస్తీర్ణము గల కమర్షియల్ యూనిట్లు 1 నుండి 6, 96 చ॥గ॥ల భూమి (ఒక్కొక్క యూనిట్ 16 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగినవి) (డాక్యుమెంట్ నెంలు. 409/2009, 410/2009, 411/2009, 412/2009, 413/2009, 414/2009) అవిభాజ్యవాటా గల యావదాస్తి. **1 నుండి 6 వరకు గల మొత్తం యూనిట్స్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టైయిర్ కేస్, లాబీ మరియు లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** స్టైయిర్‌కేస్, లాబీ మరియు లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం.

రిజర్వు ధర: రూ. 2,23,00,000/- ధరావత్తు: రూ. 22,30,000/- బిడ్డు పెంపుదల: రూ. 1,00,000/-

వేలం తేది: 16.05.2024 వేలం సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 12.00 గం॥ల వరకు

బిడ్డు దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది: 15.05.2024న సా. 05.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 15.05.2024 వరకు ఏదేని రోజున ముందస్తు అనుమతితో ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు.

ధరావత్తు చెల్లింపులు: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుటకు **https://ibapi.in INDIAN BANKS AUCTION PROPERTIES INFORMATION (IBAPI) PORTAL (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)**పై తమంతటతాము నమోదు కావలెను. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు కనీసం మూడు రోజుల సమయం పడుతుంది కనుక బిడ్డర్లు తమంతట తాముగా వేలం తేదీకి ముందుగానే తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొనవలెను. ఆసక్తి గల బిడ్డరు వారి బ్యాంక్ అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లో IBAPI వ్యాలెట్‌కు ధరావత్తును డిపాజిట్ చేయవలెను.

తనిఖీ మరియు ఏదేని స్పష్టీకరణల కొరకు ఆసక్తి గల బిడ్డర్లు **అధీకృత అధికారి మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్, శ్రీ రవి శంకర్ ప్రసాద్, సెల్ నెంలు. 9867969417, 8985622824**పై సంప్రదించవచ్చును.

**గమనిక:** ఇ-వేలం తేదీలోగా పూర్తిగా బకాయి మొత్తాలను చెల్లించనిచో పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ (ఎ) http://bank.sbi/www.sbi.co.in, (బి) https://ibapi.inhttps://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jspలలో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.

తేది: 19.04.2024
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఎం బ్రాంచ్-2, కాచిగూడ, హైదరాబాద్

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTAT : HYDERABAD
OS NO. 1570 OF 2024
BETWEEN:
Smt Sagi Usha Raju & Others
… Plaintiff
AND
The Tahasildhar, Khairatabad Mandal Hyderabad
… Defendant
To
All Concerned

That the above named plaintiffs have filed the above suit for declaration of legal heirs of late Sri Sagi Varashala Raju against the Defendants and the same is posted to 10-05-2024 for your appearance before the Hon'ble Court. If you failure to appear before the Hon'ble Court on 10-5-2024 at 10.30 am the matter will be decided as Ex-party.

(By order of the Hon'ble Court)
P Laxmi Prasad Goud
Advocate
H.No.12-1-39/105 & 10
Ganesh Nagar, Lalapet
Secunderabad-500017, T.S
Cell No.9951102102

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE CUM CHIF METROPLITAN MAGISTRTE, CUM ADDI SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT: : AT L.B. NAGAR
O.S. No. 137 OF 2024
**Between :**
Madam Dasharath and others
...Plaintiffs
AND
1. The Thsildhar, Saroornagar
2. All concerns
...DEFENDANTS
To
All concerns

Please take notice that the plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiffs as Legal Heirs of late Madam Kalavathi W/o Madam Dasharath against you. The same is posted to 26-4-2024. Inspite of notices of the Hon'ble Court, you are deliberately avoiding to receive notices as such unnecessarily the Court proceedings are delayed. Hence the Hon'ble Court ordered for substitute service of notices against you.

Therefore you are hereby directed to appear before the Hon'ble I addi Senior Civil Judge cum chief metropolitan magistrate cum add session judge, Ranga Reddy District at L.B. Nagar at 10.30 AM on 03-5-2024 either in person or through an advocate, falling which matter will be decided as per law in your absence.

//By the Order of the Hon'ble Court//
G.Rama Rao,
Advocate,
Off: 16-2-705/39/1,
Professor's Colony,
Malakpet, Hyderabad

## కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి : డా. కళ్యాణ్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27 (నినాదం న్యూస్)** కుటుంబ పాలనకు మారుపేరుగా మారి, ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో ఓటర్లను మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. మోడీ గారిని మూడో సారి ప్రధానిగా చేయాలనీ, విద్యావంతుడు, సేవాతత్పరుడు అయిన తాండ్ర వినోద్ రావును ఖమ్మం ప్రతినిధిగా పార్లమెంట్ కు పంపాలని కోరారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన గిరిజన మోర్చా సమ్మేళనానికి డా. కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ , కమ్యునిస్ట్ , టీ ఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో తాండ్ర వినోద్ రావు గారిని గెలిపించి నరేంద్ర మోడీ గారికి కానుకగా ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, భట్టి విక్రమార్క, నామా నాగేశ్వర రావు కుటుంబాల ఆధిపత్యం సాగుతోందని తెలిపారు. కుటుంబపాలన సాగించే పార్టీలకి దూరంగా ఉండాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బుసంచులతో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలని సూచించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేస్తోందని అన్నారు. సమ్మేళనానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన మోర్చా అధక్షుడు రవి రాథోడ్ మాట్లాడుతూ- భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓటు అర్థించాలని చెప్పారు. ఇవి నరేంద్ర మోడీ కి , రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ నాయక్ చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో గిరిజనులు ఆత్మ గౌరవం తో జీవిస్తున్నారని, మారుమూల గ్రామంలో జన్మించిన ద్రౌపది ముర్ము గారిని దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత మోడీ గారికి దక్కుతుందని అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా శ్రీనూ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి కుమార్, శ్యామ్ రాథోడ్, నాయకులు మోహన్ నాయక్, గుగులోతు నాగేశ్వర రావు, అట్యా నాయక్, కల్తీ రాం ప్రసాద్, భాన్య నాయక్, అజ్మీరా కిషన్ నాయక్ తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. నిజాయితీ , సేవా దృక్పథం కలిగి ఎన్నో స్వచ్ఛందసంస్థల ద్వారా వేలాది మంది గిరిజన యువతకి సహకరించిన ఘనత తాండ్ర వినోద్ రావు గారికి దక్కుతుందని వక్తలు కొనియాడారు. భద్రాద్రి-కొత్తగూడెం పర్యటనలో ఉన్న అభ్యర్థి వినోద్ రావు గారి ప్రతినిధిగా సమ్మేళనంలో పాల్గొన్న వినీత్ మాట్లాడుతూ- నాయకులు, కార్యకర్తలు వచ్చే 15 రోజులు శ్రమిస్తే, విజయం ఖాయమై వచ్చే ఐదేళ్లలో అనేక పదవులు వారిని వరిస్తాయని అన్నారు.

**గాయత్రి షుగర్స్ లిమిటెడ్**
GAYATRI
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి-2, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా. టెలిఫోన్: +91 4023414823,23314826, ఫ్యాక్స్: +91 4023414827
ఇ-మెయిల్: compliance.gayatrisugars@gayatri.co.in CIN: L15421TG1995PLC020720

**31 మార్చి 2024 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూన**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.12.2023 (ఆడిట్ కానివి) | త్రైమాసికపు ముగింపు 31.03.2023 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2023 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 22,462.98 | 7,574.05 | 22,665.55 | 37,711.06 | 38,831.38 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 3,361.65 | 131.64 | 4,143.37 | 703.94 | 846.69 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 3,361.65 | 131.64 | 6,728.87 | 703.94 | 3,432.19 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 3,361.65 | 131.64 | 6,728.87 | 703.94 | 3,432.19 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)) | 3,336.03 | 125.77 | 6,813.06 | 660.71 | 3,463.09 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 6,479.91 | 6,479.91 | 4,370.05 | 6,479.91 | 4,370.05 |
| 7. | రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | | | | (15,668.14) | (16,789.20) |
| 8. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగక పోయిననూ) | | | | | |
| | బేసిక్ (రూ. లలో) | 5.19 | 0.21 | 15.39 | 0.93 | 7.85 |
| | డైల్యూటెడ్ (* యాంటీ డైల్యూటివ్) (రూ. లలో) | 2.83 | 0.16 | 7.93 | 0.57 | 4.05 |

**గమనిక:**
1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 25 ఏప్రిల్ 2024న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/ సంవత్సరపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా **BSE** లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: **www.bseindia.com** వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా **www.gayatrisugars.com** వద్ద కూడా లభ్యమగును.

బోర్డువారి ఆదేశానుసారం
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కొరకు
సం/- (టి. సరిత రెడ్డి)
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00017122)

ప్రదేశము: హైదరాబాద్
తేది: 25.04.2024

# దేశ సుస్థిరత కోసం బీజేపీని గెలిపించండి

### బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్



**కేసముద్రం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షుల మరియు శక్తి కేంద్ర ఇన్చార్జిల, మండల కార్యవర్గ సభ్యుల పార్లమెంటరీ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం, పార్టీ అధ్యక్షుడు పొదిలి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సుస్థిరత కోసం బీజేపీ కి ఓటు వేసి మోడీని మరల ప్రధానిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు వద్ది రాజు రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాని ధర్మారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న, తుంపిల్ల శ్రీనివాస్, వేముల కొమ్మాల్ రెడ్డి, బోనగిరి ఉపేందర్, కాసిం, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ వెంకటేష్, కర్ణాకర్, నాగయ్య, మధు, ఐలయ్య, తిరుపతిరెడ్డి, శివ, ప్రేమ్ కుమార్, చంద్రకళ, గోపాల్ రెడ్డి, రామడుగు వెంకటాచారి, ఉప్పునూతల రమేష్, మల్యాల రాములు, శ్రీనివాస్, జాటోత్ నరేష్, బండి వెంకన్న, వీరారెడ్డి, వీరభద్రా చారి, పాల్గొన్నారు. మరియు కాట్రపల్లి కి చెందిన గుగులోతు హనుమాన్ నాయక్ వెంకన్న సీతారాం నాయక్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ లో చేరినారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయండి



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27 (నినాదం న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపుకు ఉద్యమకారులు కృషి చేయాలని ఈ సందర్భంగా వాళ్లు కోరారు, అదే విధంగా ఏప్రిల్ 29, 30 తారీకుల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం వస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని కూడా ప్రజలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మాజీ ఉద్యమకారులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలియజేసినారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు గెలుపుకు తమ వంతు బాధ్యతగా ఇంటింటా ప్రచారం చేసి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకి వేయాలని వాళ్లు సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటరమణ, బొమ్మెరి రామ్మూర్తి, సుబ్బారావు పగడాల నరేందర్, ఎస్ కె నాగులు మీరా, కొరివి ధనలక్ష్మి జిల్లా బి.ఆర్.ఎస్ మహిళా విభాగం నాయకురాలు మరియాకు కుమారి, గొరిల్లా నరసింహారావు లింగబోయిన సతీష్ , పోతురాజు రమాదేవి,అచ్యుతారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఇవిఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిరదే తప్ప వెనకడగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అదికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శిం చారు. అలాగే మళ్లీ బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు. ఈవీఎంలవిూద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం`వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం. ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది.ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిరదనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థవిూద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎంలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడిరది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏవిూ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

**భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం**
**తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్**

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ):

విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణ కంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడిరచారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన




తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరపున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడిరచారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్టాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడిరచారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడిరచారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

**మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంథం**
**పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్**

అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హావిూలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హావిూలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హావిూలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హావిూలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హావిూల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం.



అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హావిూ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హావిూలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హావిూలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హావిూలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014`19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హావిూలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014`19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హావిూలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం) 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైఎస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హావిూలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హావిూలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హావిూల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హావిూలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. ఆ మేనిఫెస్టో పాంప్లెట్‌లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ ఫొటోలను చూపిస్తూ.. అప్పుడు అదే ముగ్గురితో, ఇప్పుడు అదే ముగ్గురితో కొత్త పాంప్లెట్ ను ముద్రించి పంచుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హావిూలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.

# జ్ఞానంతోనే ప్రతిభ ఇనుమడిస్తుంది !

**(ఆధ్యాత్మిక చింతన )**

వీలైనంత వరకు జ్ఞానాన్ని సముపార్జించాలి. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. అప్పుడే మన ప్రతిభ ఇనుమడిస్తుంది. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన



భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

# కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**బిఆర్ఎస్‌ను వీడిన కోనేరు కుటుంబం**
**కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని బ్రదర్స్**

భద్రాద్రి కొత్తగూడెం: లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన క్రమంలో ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.

## బౌరంపేటలో బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ బాలమణి కృష్ణారెడ్డి





**ఈటలకి మద్దతుగా కమలం పువ్వు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థన**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు (కౌన్సిలర్) పీసరి బాలమని కృష్ణారెడ్డి బౌరంపేటలో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. ఈ ప్రచార సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సారథ్యంలో మరో సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కాంక్షిస్తూ సుస్థిరమైన సమర్థవంతమైన పాలన మోడీతోనే సాధ్యం అవుతుందని ఓటర్లకు అవగాహన కల్పించారు. దేశంలో జరుగుతున్న అరాచకాలు అణచి వేసి, ఆక్రందనలు తొలగించి సబ్కాసాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదంతో దేశంలో మరలా రామరాజ్యం స్థాపిస్తూ దృఢమైన శక్తివంతమైన పాలన మోడీగారితోనే సాధ్యం అని కౌన్సిలర్ వివరించారు. మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి ఆదుకునే మృతి స్వభావి అని తెలంగాణ మలి దశ ఉద్యమంలో కెసిఆర్‌తో పాటు అనేక కీలకమైన ఉద్యమాలను నడిపిన కీలకనేత, స్నేహశీలి అన్నారు. అన్నా అని అంటే మీకు అండగా నేనున్నానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు ఈటల రాజేందర్ బిజెపి అభ్యర్థి కావడం శుభ పరిణామం అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓటర్లందరూ కులం, మతం, ప్రాంతం బేధం లేకుండా మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి జయమ్మ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు

**వికారాబాద్ నియోజకవర్గ యువ నాయకులు పడిగల అశోక్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మే 13న చేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు రంజిత్ రెడ్డి గెలిస్తే పార్లమెంటులో రాహుల్ గాంధీ భజన చేస్తారు .కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తే పార్లమెంటులో మోడీ భజన చేస్తాడు కానీ మన కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తే చేవెళ్లలే ప్రజల సమస్యల కోసం పార్లమెంటులో ప్రశ్నిస్తాడు జాతీయ పార్టీల నాయకులు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు తొత్తులుగా వర్తస్తులుగా ఉండటంవల్ల అభివృద్ధికి అంకంగా మారుతుంది అదే ప్రాంతీయ పార్టీల అభ్యర్థి అయితే కేంద్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా రాష్ట్రాల హక్కుల కోసం నిధుల కోసం ఖర్చుగా పోరాడుతారని అన్నారు. బలహీన వర్గాల అభ్యర్థి గొంతు కా పార్లమెంటులో మోగాలి అంటే అధినేత కేసిఆర్ పంపిన జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని అన్నారు. తెలంగాణకు ముఖ్యంగా చేవెళ్ల పార్లమెంటుకు బిజెపి గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇచ్చి వంద రోజులు దాటిన ఇచ్చిన హామీలకు దిక్కులేదు ఈ ఓటమితో కాంగ్రెస్కు ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజలు వంగబెట్టి బండలు పెడతారని గుర్తుకువస్తుంది. బిజెపి అభ్యర్థి ఓడిపోతే బిజెపి నాయకులకు పదేళ్లు చేవెళ్ల పార్లమెంటుకు ప్రాంతానికి ఏమి చేయనందుకు ప్రజలు మనకు బుద్ధి చెప్పారని ఒళ్ళు దగ్గర పెట్టుకొని భవిష్యత్తులో కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజల కోసం ఆలోచిస్తారు కావున బిజెపి కాంగ్రెస్ ని ఓడించి బలహీన వర్గాల ముదిరాజ్ బిడ్డ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

## మల్లురవిని కలిసిన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి ని శనివారం కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలు కప్పి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటర్ స్లిప్పులు పంపిణీ



**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఆల్వాల్‌లో సాయినగర్ కాలనీ. మాధవి నగర్. కాలనీ వెంకట్రావ్ పేట. టెంపుల్ ఆల్వాల్ లో మున్సిపల్ సిబ్బంది బిఎల్ఓలు వెంకటేష్. భాస్కర్, పోలింగ్ స్లిప్స్ ఇంటి ఇంటికి తిరుగుతూ స్లిప్పులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## క్రిస్టియన్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా




- **కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించండి**
- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**మల్కాజిగిరి, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** క్రిస్టియన్ సమస్యలను పార్లమెంట్ ఎన్నికల అనంతరం క్రిస్టియన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దతు తెలిపి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. ఆనంద్ బాగ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు క్యాంపు కార్యాలయంలో శనివారం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న చర్చి పాస్టర్ లతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ పాస్టర్ లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ చర్చిలను రెగ్యులరేషన్ చేయాలని, క్రిస్టియన్స్ కమిటీకి బిల్డింగ్ ను ఏర్పాటు చేయాలని క్రైస్తవుల సమాధుల కోసం స్థలము స్థలం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ లు పిలీఫ్, ఇస్సాక్ రాజు, సాధుజోషఫ్, మణి, సర్వనన్, శామ్యూల్, పద్మారావు, జాన్ పాల్, బెన్ హార్, శ్రీనివాస్ రావు, ఆనంద్ రావు, స్వీటీ, కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, జీడీ సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, కన్నా, పార్థసారథి, సందీప్ గౌడ్, ఫరీద్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మిరెడ్డి




**కాప్రా, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని టిఎస్ఐఐసి కాలనీ శనివారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏసరావు నగర్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్

**గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపిలో చేరికకు సుముకత**
**జేపీ నడ్డా సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనుటకు రావుల శేషగిరి ఏర్పాట్లు**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గత 25 సంవత్సరాలుగా రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా, మూడు పర్యాయాలు డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా ఉన్న రావుల శేషగిరి డిఆర్ఎస్ పార్టీ తీర్థ పుచ్చుకున్నారు. అనంతరం వరుసగా రెండు పర్యాయాలు డిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ గెలిచి ప్రజల మన్ను నిలుపొందారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో పార్టీలో జరుగుతున్న అంతర్గత విభేదాల కారణంగా కార్పొరేటర్ రావుల శేషగిరి డిఆర్ఎస్ పార్టీని వదిలి కాషాయ కండువా కప్పుకొనుటకు నిర్ణయించుకున్నారు. సోమవారం జి కే నడ్డా హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ఆయన సమక్షంలో సమక్షంలో బిజెపి పార్టీకి కార్పొరేటర్ రావుల శేషగిరి సన్నాహాలు చేసుకుంటున్నారు.

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించుటకు బి ఆర్ ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరుతున్న రావుల శేషగిరి తన శక్తి యుక్తులను ఈటెల రాజేందర్ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తారని ఆశాభావం ప్రజలలో నూతన ఉత్తేజం ఏర్పడుతుంది. ఈ క్రమంలో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని కె ఆర్ సి ఆర్ కాలనీలో ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తో కలిసి కార్పొరేటర్ రావుల శేషగిరి సమావేశంలో పాల్గొని ఎన్నికల్లో విజయం పొందుటకు చర్చించారు.

## జగద్గిరిగుట్టలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

- **ఓరుగంటి కృష్ణా గౌడ్, రషీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**
- **ఆహ్వానించిన కూన శ్రీశైలం గౌడ్ సునీత మహేందర్‌రెడ్డి, కొలను హనుమంత రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డిలు**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపులో భాగస్వాములు కావడానికి జగద్గిరిగుట్ట కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. జగద్గిరి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, రషీద్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో సుమారు వందమంది చేరినట్లు ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిలు, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరై చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమిష్టిగా ఉండి సైనికుల పని చేయాలని సూచించారు.

## ఫిర్ ఏక్ భార్ మోదీ సర్కార్

**వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 నినాదం న్యూస్:** తాండూర్ నియోజకవర్గం తాండూర్ పట్టణం లోని వివిధ బూత్ లలో వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ తన వార్డు లోబూత్ అధ్యక్షా కార్యదర్శులతో కలిసి పార్టీ ప్రచారం చేయడం జరిగింది 19 వర్డు సీతారాం పెట్, 20వా వర్డు గాంధీ నగర్ 31 వర్డ్ సీతారాం పెట్ 2, 32వర్డ్ సీతారాం పెట్ 3.బూత్ లు 147/148/149/150/155/156/ లలో అధ్యక్షా కార్యదర్శులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, కేంద్రంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ రావాలని దేశం శాంతియుతంగా అభివృద్ధి పదంలో ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ సగ్రే, రాఘవేందర్, విక్రాంత్, పరిగి రాజు, చంద్ర కాంత్, భాను ప్రసాద్, యాదగిరి. కోర్డినేటార్స్ దివిటి కృష్ణ, పరిగి యాదగిరి, బూత్ కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి విజయం ఖాయం

**వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు**



**మల్కాజిగిరి, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం ఖాయమని వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా వినాయక్ నగర్ లోని పలు కాలనీలలో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, పాదయాత్ర ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే, కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన బిజెపి నేత మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలను రాఘవరెడ్డి గార్డెన్ లో సీనియర్ పాత్రికేయులు చింతల శ్రీనివాస్ దంపతుల కుమార్తె ప్రగతి –ప్రవీణ్ కుమార్ ల వివాహ వేడుకలకు బిజెపి నాయకులు ఎస్ మల్లారెడ్డి తో కలిసి కలిసి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రధర్, సింగారం మల్లేష్, మురళి కృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జగదీష్, వీరాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం




**అల్వాల్, ఏప్రిల్ 27( నినాదం న్యూస్)** మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటా మన్నారు. అల్వాల్ డివిజన్ నాయకులు గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు శనివారం ఓల్డ్ ఆల్వాల్ లోని చాకలి బస్తి. కింది బస్తీలలో తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి నల్ల బలవంత రెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యకిరణ్, నాగేశ్వరరావు, ఉదయ్ దేవేందర్, అశోక్, మధు. లావణ్య కృష్ణ, లావణ్య, ప్రవీణ్ , నిర్మల, దేవమ్మ వరలక్ష్మి, సుకన్య, లీలమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం



**అల్వాల్ ,ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరే టర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్,భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ సేవ సర్కిల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు జయశంకర్ సార్ కు తెలంగాణ తల్లి విగ్రహంకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేశారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, చంద్రశేఖర్ ,శోభన్ బాబు, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, లోకేష్, రాజేందర్, యాదగిరి గౌడ్, సతీష్, నామ, వీణ, నందిని, సరిత, సులోచన, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



**ధర్మారం ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఈ రోజు పెద్దపెల్లి ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కొరకు రామయ్యపల్లి, రచ్చపెల్లి మరియు చింతలపల్లె గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది,గతంలో కొప్పుల ఈశ్వర్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాల గురించి వివరించి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరనైనది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాలి

- తెలంగాణ బిల్లుపై మొదటి ఓటు వేయడం అదృష్టం
- ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు



**ఖమ్మం ఏప్రిల్27, ( నినాదం న్యూస్ ):** పోరాడు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ఈ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లు లో తాను మొదటిసారిగా ఓటు వేయడం జరిగిందని ఖమ్మం పార్లమెంటరీ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, ఒకరి నొకరు తినిపించుకొని సంబరా లు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యకర్తలతో జరిగిన సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఏవిధంగానైతే చరిత్ర తిరగరాశారో అదే విధంగా కెసిఆర్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచి చరిత్రను తిరగ రాస్తుం దని చెప్పారు . పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన పృుడు తాను మొదటి ఓటు వేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, చాలా సంతోషంగా ఉందన్నారు. అందరి కష్టం వల్లే తెలంగాణ సాధించుకుని రాష్ట్రంలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నా మని చెప్పారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను చరిత్ర ఉన్నంతకాలం గుర్తుంచు కుంటారని చెప్పారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణాను కాపాడుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలసి తనను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలవాలని పేర్కొన్నారు. 15వ లోక్ సభ లో తెలంగాణా బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంలో పార్లమెంట్ ను స్తంభింపజేసి, రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. తరవాత కేసీఆర్ సీఎం గా 10 ఏళ్ళు పరిపాలించుకునిపెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకొని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుకున్నామని తెలిపారు. తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని సమకూర్చుకుని యావత్ తెలంగాణా సమాజాన్ని మార్చుకున్నామని చెప్పారు. ఉద్యమ కారుల త్యాగాన్ని, కష్టాన్ని చరిత్రలో మరువ లేమన్నారు. 2019 ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో కారు గుర్తుకు ఓట్లు వేసి, బ్రహ్మాండ మైన మెజార్టీతో గెలిపించారని, మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపితే కేంద్రంతో కొట్లాడి, నిధులు తెచ్చి, మరింత అభివృద్ధిని సాధిస్తానని అన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాలో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర ను విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి, తెలంగాణా తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి, జై తెలంగాణా అంటూ నినదించారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వం రావు,సుడా మాజీ ఛైర్మన్ బస్సు విజయకుమార్, నాయ కులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు , ఉప్పల వెంకటరమణ ,తాజుద్దీన్,ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బా రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర తనిఖీలు



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27 ( నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శ్రీనివాస్ కాలనీ ఎస్ ఎస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్న 2 టౌన్ ఎస్ఐ రాఘవయ్య. ఈ సందర్భంగా ఎస్ ఐ రాఘవయ్య మాట్లాడుతూ పత్రాలు లేని వాహనాలను వినియోగించిన. మైనర్ బాల బాలికలకు వాహనాల అప్పగించిన కఠిన చర్యలు తీసుకుంటామన్న అన్నారు.

## సుధారాణికి ఉగాది పురస్కారం



**సత్తుపల్లి,ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు, వితంతువులు, దివ్యాంగులు, దినసరి కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుధారాణికి సూర్య చంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ ఉగాది పురస్కారాన్ని అందజేసింది. శనివారం హైదరాబాదులోని భారత వికాస్ పరిషత్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పద్మాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధారాణి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆమె సేవా దృక్పథం ఎంతో మందికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. సుధారాణి మాట్లాడుతూ తనకు ఈఅవార్డు ఎంతో ప్రత్యేకమని, తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తన ట్రస్టు తరఫున మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ



**ఆళ్లపల్లి ఏప్రిల్ 27 నినాదం న్యూస్:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలీ సులు ఎక్కడికి అక్కడ నిఘ పెంచుతూ రాకపోకలు సాగించే వాహనాలను క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. మండల పరిధిలోని అనంతోగు గ్రామంలో ఎలక్షన్ కోడ్ తనిఖీలలో భాగంగా పోలీస్ చెక్పోస్ట్ వద్ద స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు వాహనాన్ని తనిఖీ చేయగా ఇట్టి తనిఖీలలో స్థానిక ఎమ్మెల్యే తన వాహనం దిగి పోలీసులకు సహకరించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీస్, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, టిఎస్ఎస్ పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29న కేసీఆర్ పర్యటన : పువ్వాడ అజయ్ కుమార్





**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27(నినాదం న్యూస్):** ఖమ్మం నగరం మమత ఆసుపత్రి క్యాంపస్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగిన బిఆర్ ఎస్.కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో ఎర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ 29 న ఖమ్మం నగరంలో బిఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన బస్సు యాత్రను విజయవంతం చేయాలని అజయ్ కుమార్ కోరారు.

## ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

### ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, వై.విక్రమ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి



**ఖమ్మం, ఏప్రిల్ 27, ( నినాదం న్యూస్ ):** ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు లో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందు కోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు, యూని వర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 8886661866, 8886861866 నెంబర్కు సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు పార్టీ పతాకాన్ని ఎగురవేసి ఉత్సవాలు జరుపుకున్నారు. అనంతరం వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ, ముఖ్య నేతలు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించి సుదీర్ఘ పోరాటం అనంతరం గమ్యాన్ని ముద్దాడిన తెలంగాణ రాష్ట్ర సమితి. ఇటీవల భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టింది అని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేపి వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కెసిఆర్ సాధించిన పనులు మరవద్దు




**ఖమ్మం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కెసిఆర్ చేపట్టిన పనులు ఎవరు మరవద్దని మాజీ మంత్రి అజయ్ కుమార్ అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 23 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపి, పార్టీ కార్యాలయం ఆవరణలో జెండాకు వందనాలు అర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను తెలంగాణ జాతిపిత కేసీఆర్ గారు చేసిన పనులను మరుగున పడేలా చేద్దాం అనుకునే మరుగుజ్జులకు అది జరగని పని రాష్ట్ర ప్రజల హక్కుల కోసం ఎంత దూరమైనా వెళ్తా.. చావు నోట్ల తలైన పెడతా అని సవాల్ చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి కేసిఆర్,నాటి యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించిన వ్యక్తి కేసిఆర్. ని అన్నారు. రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసిఆర్, ఈ ఎన్నికల్లో ఆయనకు ఖమ్మం సీటును కానుక గా ఇవ్వండి, ఈ నెల 29న జరిగే కేసిఆర్ బస్సు యాత్రను పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.ని అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ నుండి జెడ్పీ సెంటర్ వరకు ఈ బస్సు యాత్ర జరుగుతుందిని, నామా నాగేశ్వరరావు స్థానిక వ్యక్తి. ఆయనకు మన సమస్యలు తెలుసు. మన ప్రాంతానికి చెందిన వ్యక్తిని మనం గెలిపించుకోవాలిని అన్నారు. పార్లమెంట్లో మన జిల్లా గురించి, సమస్యల గురించి మాట్లాడిన వ్యక్తి నామా నాగేశ్వరరావు.. అటువంటి వ్యక్తికి మరొకసారి అవకాశం కల్పించాలి. మన గొంతుక ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలిని అన్నారు.

### జిల్లా బిడ్డగా భావించి ఓటెయ్యండి : నామ

ఖమ్మం జిల్లా బిడ్డగా, మీ బిడ్డలా భావించి నాకు ఓటు వేసి గెలిపించండి.,10 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా నేను మన జిల్లా ప్రయోజనాల గురించి ఆలోచించి పని చేశనా ని అన్నారు. మన రాష్ట్రానికి రావల్సిన నిధుల గురించి, మన రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్ట్ ల గురించి నేను కొట్లాడి తీసుకుని వచ్చా. నేను పార్లమెంట్ సభ్యునిగా లేని సమయంలో ఖమ్మం జిల్లాకు ఏ ఒక్క నేషనల్ హైవే కూడా లేదు. నేను పార్లమెంట్ సభ్యునిగా కేంద్రంతో కొట్లాడి ఖమ్మం జిల్లాకు నేషనల్ హైవే తీసుకునివచ్చా. ఖమ్మం జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఒక్క నవోదయ స్కూల్ కూడ లేదు, ప్రతి జిల్లాకు ఒక నవోదయ స్కూల్ ఉండాలి. మెడికల్ కళాశాల కూడ ఖమ్మం లో లేదు మేము పార్లమెంట్ లో పోరాడటం కారణంగానే అవి మన జిల్లాకు వచ్చాయి. నేను పాల్వంచలో చదువుకున్నా. ఇక్కడి ప్రజలకు నా మీద నాటి నుండే అభిమానం ఉంది. ఖమ్మం జిల్లా ప్రజలు వరదల్లో ఇబ్బందులు పడుతున్నారు అంటే నేను వదిలి పెట్టలేదు, మా నాన్న ట్రస్ట్ ద్వారా సేవ చేశాం. జిల్లా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతుంటే నీళ్ల ట్యాంక్ లు ఏర్పాటు చేశాం. నా జీవితం ఇప్పటివరకు, ఇక మీదట ఖమ్మం జిల్లా ప్రజల కోసం, ప్రజలతోనే సాగుతుంది. 10 ఏళ్లలో కెసిఆర్ మా నాయకుడు నమ్మశక్యం కానీ అభివృద్ధి రాష్ట్రంలో చేశారు. మా నాయకుడు మాకు దిశా నిర్దేశం చేశారు, ప్రతి పక్షంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటా. 17వ లోక్ సభలో రాష్ట్రం నుండి నలుగురు బీజేపీ వాళ్ళు, ముగ్గురు కాంగ్రెస్ వాళ్ళు ఉండి కూడ ఏ రోజు జిల్లా గురించి, రాష్ట్రం గురించి మాట్లాడలేదు. నా గురించి నేను చెప్పడం కాదు, నా గురించి పెద్దలు చెప్పారు జిల్లా ప్రజలకు తెలుసు. ఇంకా ఒకసారి ఖమ్మం జిల్లా ఓటర్ మహాశయులు నాకు అవకాశం ఇవ్వండి. మీరు నన్ను ఆశీర్వదించి, మంచి మెజార్టీ ఇస్తారని నాకు నమ్మక పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించలెలి ని కోరారు.

## గులాబీ శ్రేణులకు ఎంపి రవిచంద్ర శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావులతో కలిసి పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా తెలంగాణ భవన్‌లో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గులాబీ జెండాను ఎగురవేసి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నగర శాఖ అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ,బమ్మెర రాంమూర్తి, ఉప్పల వెంకటరమణ, గుండ్లపల్లి శేషగిరిరావు, సుబ్బారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జై తెలంగాణ జైజై తెలంగాణ వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలిజయహెూ జయహెూ కేసీఆర్ జయహెూ. జోహార్లు జోహార్లు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ఏప్రిల్,27, (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిలుగా హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచం ద్ర, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్‌జెసి కృష్ణ, కొండబాల కోటేశ్వరరావు, తదితరులు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు పార్టీ జెండాను ఎగరవేశారు. జై తెలంగాణ.. అంటు నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహాన్నికి నాయకులు, శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మీతో నడుస్తా.. మీకు అండగా నిలుస్తా: ఆర్ఆర్ఆర్




**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్27 ( నినాదం న్యూస్):** తెలతెలవారుతుండగా మెడలో కాంగ్రెస్ కం డువా వేసుకుని అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వాకర్లతో అడుగులేస్తూ క్రికెట్ క్రీడాకా రులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపో యారు రఘు రాం రెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ముందుకు నడుస్తూఅక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుపై ఓటేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండో ర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు మరకత శ్రీ లక్ష్మీ గణపతి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు సంకట హర చతుర్థి పురస్కరిం చుకొని ప్రత్యేక హెూమాలు జరిపించారు. వేకువ జామున స్వామికి సుప్రభాత సేవ విశేష అభిషేకము నవగ్రహ పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ చంద్రకళ పాల్గొన్నారు. ఆమెకు ఆలయం మర్యాదలతో సత్కరించి స్వామివారి మేమెంటో తీర్థ ప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల క్రతువును దగ్గర ఉండి ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరజ్యోతి, జ్యోతి శ్రీయ, సిద్దు, వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ తండాల్లో యువతి వివాహానికి బియ్యం అందజేత




**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో నిరుపేద కుటుంబానికి చెందిన సభావట్ వాలి-అంజ్యా నాయక్ పుత్రిక శిరీష వివాహానికి మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన 100 కేజీల బియ్యాన్ని మేడిగడ్డ తండా కాంగ్రెస్ పార్టీ యూవజన నాయకుడు విజయ్ రాథోడ్ చేతుల మీదుగా బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మేడిగడ్డ తండాలో ఇప్పటి సుమారు 44 మంది కుటుంబాలకు తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ వారి వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మల్లేష్ నాయక్‌కు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్. రవీందర్. బిచ్య. కవిత. రజిత. అరుణ. సువాలి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరును గోస పెట్టి..ముసలి కన్నీరు ఎందుకు..?

- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
పాలమూరును గోస పెట్టి ఇప్పుడు ముసలి కన్నీరు ఎందుకు కారుస్తున్నావు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రశ్నించారు. ఈరోజు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు తెలంగాణ ఉద్యమాన్ని బ్రతికించడమే కాదు కెసిఆర్ కు రాజకీయ బిక్ష కూడా పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి అయినటువంటి కేసీఆర్ తనకు బిక్ష పెట్టిన పాలమూరును తుంగలో తొక్కి, పాతిక లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ని నిర్వీర్యం చేసి, కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు పెట్టి మొదటి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఏ కృష్ణ నది నీరు కోసం అయితే ఉద్యమాలు జరిగాయో, ఏ పోతిరెడ్డిపాడు కోసం పాలమూరు ప్రజలు గొంతెత్తి తెలంగాణ రాష్ట్ర రైతులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారో వాటన్నింటిని కాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడి మన పాలమూరు ప్రజలను నిలువునా మోసం చేశారని అని ఆయన అన్నారు. 93 వేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు నుంచి దొంగచాటుగా దోచుకు పోతుంటే జగన్మోహన్ రెడ్డి తో చీకటి ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ లోని ఎంపి సీట్ల కోసం లాలూచీ పడి టిఆర్ఎస్ పార్టీ ని బిఆర్ఎస్ గా మార్చింది కేసిఆర్ స్వార్థం కాదా అని ఆయన ప్రశ్నించారు. భిక్ష పెట్టిన పాలమూరును సస్యశ్యామలం చేస్తా, వేలకొద్దీ కంపెనీలు తెచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా అని కాకమ్మ కబుర్లు చెప్పి పది సంవత్సరాల కాలంలో ఒక్క సాగునీరు ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ, పట్టుమని పది కంపెనీలు కూడా పాలమూరుకు తేలేదు కానీ, తన సొంత జిల్లా అయినా మెదక్ కు మాత్రం వందల కొద్ది కంపెనీలను తెచ్చి అక్కడ అభివృద్ధి చేయడం జరిగింది ఆయన స్పష్టం చేశారు.




అందుకే మన పాలమూరు ఓటర్లు చాలా విజ్ఞత తోటి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 14 సీట్లకు గాను 12 సీట్లను ఇచ్చి ముఖ్యమంత్రి స్థానంలో మన పాలమూరు బిడ్డ గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారిని కూర్చోబెట్టారని ఆయన చెప్పారు. పాలమూరు పర్యటనలో నిన్న రుణమాఫీని గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని కేసిఆర్ అంటే హాస్యాస్పదం గా ఉందని, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల వాగ్దానం లో ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేస్తా అని వాగ్దానం చేసి రెండు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రజలు , రైతులు పోరాటం చేస్తే కానీ రెండు సంవత్సరాల తర్వాత మొదటి విడతగా కేవలం 25 వేలు లోపు రైతు రుణం కలిగన 3 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసిన చరిత్ర మీదని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించి విధ్వంసం చేశారని, వేల కోట్ల అప్పులను చేసి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారాల్లోకి వచ్చి ఐదు నెలల కాలం కూడా పూర్తికాకుండానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని ఆయన ధీమా స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్కతో కలిసి ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బ్యాంకులతో చర్చించి ఇతరాత్ర ఆర్థికపరమైనటువంటి సర్దుబాట్లు చేసి రైతులను మేలు చేస్తామని ఆయన తెలిపారు ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇచ్చిన చరిత్ర మాది అని ఆయన అన్నారు. ఉద్యమం సమయంలో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసింది మీరు కాదా అని, ఇప్పుడు మళ్లీ భూటకపు రాజీనామ నాటకాలు కొత్తగా దొంగ నాటకాలు మొదలు పెట్టారని హరీష్ రావు చేస్తున్నటువంటి రాజీనామాలను భూటకపు రాజీనామాలని, తెలంగాణ ప్రజలను ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. 2004 -2014 మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఆనాడు ఇచ్చినటువంటి వాగ్దానాలు అన్నింటిని అమలు చేశామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక తెలంగాణ ఇస్తామని, రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో నష్టపోతామని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని ఆయన తెలిపారు. ఎన్నికల స్టంట్‌తో దళిత బంధు పథకం లాంటి ఆర్థిక క్రమశిక్షణ లేని పథకాలను తెచ్చి కేవలం ఒక ప్రాంతానికి దళిత బంధువుని ఇచ్చి దళితులలో ఆశను రెచ్చగొట్టినటువంటి విధ్వంసకారుడుగా నిన్ను చూస్తారని కెసిఆర్ ను ఉద్దేశించి ఆయన అన్నారు. క్రమశిక్షణ తోటి ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేస్తామని ఆరు గ్యారెంటీలను తూచా తప్పక అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బిజెపితో ఉన్నటువంటి లోపాయికారీ ఒప్పందంతో పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించలేదని ఆయన అన్నారు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోతుందని కనీసం డిపాజిట్ కూడా దక్కదని తెలిసి కొత్త నాటకాలకు బిఆర్ఎస్ పార్టీ తెర లేపుతున్నది ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, ఐ ఎన్ టి యు సి రాములు,లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ని వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. శనివారం ఉదయం హనుమకొండ లోని వారి నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం లోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డిసి వైట్ హౌస్ లో వికాన వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో, డల్లాస్ లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్వికేషన్ లో, సియటెల్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాలలో, తదితర తెలుగువారి కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వవ్యాప్తం గావించనున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వారి నివాస గృహంలో డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ని అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని, బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుటకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటపెల్లి గ్రామ పూర్వ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థులు ఎంచుకోవాలి



**డోర్నకల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత ఆదేశానుసారం లెక్చలర్లు ఇంటర్ పాసైన విద్యార్థుల తల్లితండ్రుల ఇంటికెళ్లి కరపత్రం అందజేసి ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఆహ్వానించారు.కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి వెంకన్న,టి లక్ష్మ,ఎస్ కే యాకుబ్, వీరన్న పాల్గొన్నారు.

## పీఎన్ మూర్తి చేతుల మీదుగా మేడే ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
మేడే ఉత్సవాలను జయప్రదం చేయడం కోసం శనివారం మధ్యాహ్నం షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో వేల్పుల వీరేశం పటేల్ అధ్యక్షతన హనుమకొండలోని ఆర్ జీవన్ లాల్ కాంప్లెక్స్ లో, పిఎన్ మూర్తి క్లాత్ స్టోర్ ప్రముఖ వస్త్ర వ్యాపారం యజమాన్యం పి ఎన్ మూర్తి చేతుల మీదుగా మే డే కరపత్రాల ఆవిష్కరించినారు.ఈ సమావేశానికి ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించి, ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన సందర్భంగా ఆనాటి పెట్టుబడి దారులు, వారి గుండాలు, పోలీసులు జరిపిన తుపాకీ కాల్పుల్లో, చనిపోయిన వారి రక్తం తడిసిన ఎగురవేసిన మన ఎర్రజెండే ఈ మే డే కు స్ఫూర్తిదాయకంగా ప్రపంచ కార్మికులు మే డే ను జరుపుకుంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, అదేవిధంగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులన్నీ కాలరాస్తూ ఈ దేశంలో ఉన్న బడా పెట్టుబడిదారులకు, సామ్రాజవాదులకు, అనుకూలంగా విధానాలను అవలంబిస్తున్నారని, ఈ కార్మిక వ్యతిరేక విధానాలను



వ్యతిరేకిస్తూ రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా కార్మిక వర్గం ఐక్యం కావాలని, ఈ మే డే ను పూర్తిగా హనుమకొండ మండలంలోని అన్ని మండల కేంద్రాలలో జెండాలు ఎగురవేసి మే డే స్ఫూర్తిని కార్మిక వర్గానికి ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, ఆయన కార్మికుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈదా నరేందర్, వేల్పుల వీరేశం పటేల్, కుట్టి కొప్పుల శివ, పిండి లక్ష్మణ్, దాచేపల్లి కారుణ్య, వల్లెపు మంజుల, రసమల్ల సదానందం, కట్కూరి ఉమా, తాళ్ల పెల్లి స్వాతి, గజిబిల్లి సతీష్, ఉప్పుల రమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావాలని పెబ్బేరు రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు నేతుల నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని పెబ్బేరు మండల లోని కంచిరావుపల్లి తండాలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు నారాయణ బిజెపి కిసాన్ మోర్చా కిసాన్ మోర్చా జర్నల్ సెక్రెటరీ వనపర్తి జిల్లా శక్తి కేంద్ర ఇన్చార్జి వెంకట్రాంరెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తూ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలని నాగర్కర్నూల్ పార్లమెంటు అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యమని కేంద్రంలోని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు కావాలన్నా బిజెపి పార్టీని గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు పెబ్బేరు మండలంలోని 188వ బూత్ అధ్యక్షులు దిలీప్ 190 బూతు సభ్యురాలు రాత్లావత్తు పిక్లీ నాయక్ బాలరాజు లక్ష్మణ్ నాయక్ పీరియడ్ నాయక్ సాలమ్మ నాయక్ భాస్కర్ నాయక్ బిజెపి ప్రధాన కార్యదర్శి నాగరాజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి 12 రోజులు మాత్రమే మిగిలిందని ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అభ్యర్థిస్తూ ఓటర్లను కోరారు.

## తీగల వాగు ప్రాజెక్టు గ్రామసభ




**మల్హర్ రావు, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
మండలంలోని ఆడవాల పల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో తీగల వాగు ప్రాజెక్ట్ నిర్వాసితుల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో సేకరించిన వివరాలతో కూడిన జాబితాను గ్రామ సభలో చదివి వినిపించడం జరిగిందని, అదేవిధంగా నిర్వాసితుల అభ్యర్థన మేరకు కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లతో కూడిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎంపీ ఓ విక్రమ్ కుమార్, డి.ఈ ఇరిగేషన్ మధుసూదన్, ఆర్ఐ రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ సునీత, సతీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేగొండలో 30న సీఎం సభ

### స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు గండ్ర రేవూరి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30న జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. సభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. శుక్రవారం సాయంత్రం సభ స్థలాన్ని భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాశ్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, పార్టీ నేతలతో పలు విషయాలపై చర్చించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం ఎలిప్యాడ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని, పరకాల నియోజకవర్గం నుండి తరలివచ్చే ప్రజల కోసం పరకాల రూట్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని, భూపాలపల్లి, గణపురం, చిట్యాల నుండి వచ్చే వాహనాల కోసం కాకతీయ గురుకుల పాఠశాల పక్కన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మూడు రోజులు కాంగ్రెస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడే ఉండి ఏర్పాట్లను చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను ప్రజలను అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి అధికార



ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జెడ్పిటిసి సాయిని విజయ ముత్యం, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జాన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, శ్రీధర్ గౌడ్, మైస సుమలత బిక్షపతి, నాయకులు పట్టెం శంకర్, మటిక సంతోష్, మేకల బిక్షపతి, నడిపెల్లి శ్రీనివాస్ రావు, పాత పెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, బండారి దేవేందర్, బోయిన వినోద్, చల్ల గురుకుల సుదర్శన్, చిగురు మామిడి రాజు, గంజి రజనీకాంత్, గండి తిరుపతి గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## వృషభరాజల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వృషభరాజ బండలాగుడు పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ సందర్భాల్లో ఉత్సవాల సందర్భాల్లో గ్రామాల్లో నిర్వహించే బండలాగుడు పోటీల కార్యక్రమంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందని, బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆకర్షణగానిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ లక్ష్మణులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ కాంగ్రెస్ నాయకులు సత్య శీలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివన్న,ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగే శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీరు,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కోదండం, వార్డు నెంబర్ వెంకటయ్య,బుచ్చన్న నాయక్,మెకానిక్ శంకర్, మేస్త్రి శివ, కొంకలి కృష్ణయ్య, ధన్వాడనాగరాజు ,పార్థసారథి,ఉప్పరి యాదగిరి, తెలుగు బాలయ్య, శివాలు, కిషోర్ ,శివుడు వెంకటేష్ అనంతరాములు వెంకట్ రెడ్డి,మల్లేష్, వెంకటేష్, రవి, శంకరయ్య ,కోదండం, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓపెన్ ఇంటర్ పరీక్షలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండల కేంద్రము లో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్. ఇంటర్ రెండో రోజు ఆంగ్లం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షలు సిసి టీవీల నిఘా మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించినట్లు వారు తెలిపారు ఓపెన్ పదవ తరగతిలో 247 మంది దరఖాస్తు చేసుకోగా 215 మంది హాజరైనట్లు ఓపెన్ ఇంటర్లో 370 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 324 మంది హాజరైనట్లు వారు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మూడు సెంటర్లను తనిఖీ చేసి పరీక్షల ఏర్పాట్లు నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.



# 29న ఓటరు చైతన్యయాత్ర విజయవంతం చేయాలి

### అదన కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటరుకు తన బాధ్యతలను గుర్తుచేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచనల మేరకు వనపర్తి జిల్లాలో మెగా ర్యాలి నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 5.30 నుండి దాదాపు 5000 మందితో మెగా ర్యాలీ నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై శనివారం ఉదయం తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30 నుండి మూడు ప్రాంతాల నుండి ఏక కాలంలో 3 ర్యాలీలు ఏర్పాటు చేయాలని మూడు ర్యాలీలు సాయంత్రం 6.00 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కలిసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం నుండి ఒక ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి ఒక ర్యాలీ, టౌన్ పోలీస్



స్టేషన్ ప్రాంగణం నుండి మరో ర్యాలీ ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు వాటికి సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులతో ఈ మెగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఒక్కో ర్యాలీలో కనీసం 2000 మంది ఉండాలని ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులు వారి వారి సంప్రదాయ వేషధారణతో ర్యాలీలో హాజరు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని అదే సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా ప్రజలను అవగాహన కల్పించాలనేది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏప్రిల్, 29వ తేదీన ఓటరు చైతన్య శోభాయాత్ర పేరుతో మెగా ర్యాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వారి శాఖల సిబ్బందితో పాటు లబ్ధిదారుల సమీకరణ కై బాధ్యతలను అప్పగించారు. ర్యాలీకి రోడ్డు భద్రత బందోబస్తు చేయాల్సిందిగా డిఎస్పీ వెంకటేశ్వర్లు ను సూచించారు.కనీస మౌలిక వసతుల ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కవులు కళాకారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ ఓటరు చైతన్య శోభాయాత్ర లో స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## ఎంసీఎంసీ కేంద్రాన్ని సందర్శించిన పరిశీలకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్మి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనా లు శనివారం పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నిక సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, ఎంసిఎంసి కమిటీ సభ్య కార్యదర్శి ఎన్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రాన్ని కేసీఆర్ సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం సాగుతుంది

- **పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రం కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత తొమ్మిదేళ్లుగా తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏర్పరిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర రావు తమ పార్టీ అధినేత సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం పాలన సాగుతుందని ఆయన విమర్శించారు. సాధ్యం కానీ వాగ్దానాలు ప్రగతిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించి అధికారినికెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీలను నెరవేర్చకపోగా తమ పార్టీ అధినేత కేసిఆర్ పై లేనిపోని విమర్శలు చేయడం తగదని ఆయన అన్నారు. ఏ లక్ష్యానికి అయితే తమ పార్టీ ఆవిర్భవించి ఏందో ఆ లక్ష్యాన్ని ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటూ తెలంగాణలో ఏ ఒక్కరికి కూడా సమస్యలు లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్న తమ పార్టీ అధినేతను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణం లెక్కచేయకుండా ఉద్యమం చేసి అన్ని వర్గాలను కలుపుకొని ఏక తాటిపై నడిచి ఉద్యమాన్ని నడిపించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. అదేవిధంగా ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ పండగ వాతావరణం లో జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులను ప్రతి ఒక్కరిని గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, మేయర్ దండు నీతూ కిరణ్, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు

- **శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో రాణించవచ్చని ఆ లక్ష్యంతో ముందుకు వెళితే దేనినైనా సాధించవచ్చు అని విజయం వరిస్తుందని శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి, సేవా సమితి ఫౌండర్ పూరి చంద్రకళ అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో 1000/960 మార్కులతో జిల్లా ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించిన సానియా కష్టపడి చదువుకొని ర్యాంకు సాధించడం హర్షనీయమని చెప్పారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. పేద విద్యార్థులకు భవిష్యత్తులో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

- **నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
భారతదేశంలో ప్రజాస్వామ్యం పేరుతో ధనస్వామ్యం రాజ్యమేలుతుందని, పర్యవసరంగా పాలన కార్పోరేట్ శక్తుల, మతోన్మాద శక్తుల, ఏలుబడిలోకి వెళ్లి నియంతృత్వం నిరంకుశ పాలన కొనసాగుతుందని దీనిని ప్రజలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తిప్పికొట్టాలన్నారు. శనివారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో ఎర్ర కుమారస్వామి అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ నియంతృత్వం, నిరంకుశ పాలనతో ఫాసిస్ట్ విధానాలతో, ఒకే దేశం ఒకే పార్టీ ఒకే నాయకుడు అని దేశాన్ని నియంతృత్వం పాసిజం వైపు తీసుకెళ్లడాన్ని ప్రజాస్వామిక వాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కావ్యను గెలిపించడం ద్వారా నియంత పోకడలతో భాజపా చేస్తున్న నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టే వాళ్ళం అవుతాము ఆమె అన్నారు. పార్లమెంటులో నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక బిల్లులైన 370 ఆర్టికలు రద్దు, జీఎస్టీ బిల్లులు, రైతు వ్యతిరేక బిల్లులు, తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం ద్వారా ఏకపక్షంగా ప్రజా వ్యతిరేక బిల్లులు ఆమోదింప చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. 99 శాతం గా ఉన్న ప్రజల యొక్క సంపదను ఒక్క శాతంగా ఉన్న కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న భాజపాను చిత్తుగా ఓడించాలని, కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని, ఆమె పిలుపునిచ్చారు. రాజ్యాంగ సమీక్ష పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్వం చేస్తూ రిజర్వేషన్లను తొలగించే కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. 1991లో 10 శాతం మంది బిలియనీర్లు ఉండ గా ఒక్క శాతం మందిలో 40% దేశ సంపద కేంద్రీకృతమై ఉందని, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2024 స%శ%. లో 2400 బిలియనీర్లు సంఖ్య పెరిగిందని, ఇది పేదలను కొట్టి గద్దలకు వేసినట్లు ఉందని చెప్పారు. ప్రపంచ ఆకలి సూచికలో 125 దేశాలలో భారతదేశం111వ దేశంగా ఉండడం సిగ్గుచేటైన విషయం అన్నారు. కార్పొరేట్ శక్తులకు 12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి రైతులకు మాత్రం ఆత్మహత్యలు మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మోతే లింగారెడ్డి బి కే యం యు జాతీయ నాయకులు




మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు 210 దినాలు కల్పించి 600 వేతనాలు ఇవ్వాలని, కేంద్రాన్ని డిమాండ్ చేసినారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అసంపర్తి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 29న వరంగల్ హంటర్ రోడ్ లోని డీ కన్వెన్షన్ హాలిడే జరుగు డాక్టర్ కడియం కావ్య ఎన్నికల సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు. ఈ సమావేశంలో కల్వచర్ల వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల వికాస్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- **నోడల్ అధికారులతో సమావేశమైన ఎలక్షన్ అబ్జర్వర్లు**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్మి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నిజామాబాద్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జగిత్యాల కలెక్టర్ డాక్టర్ యాస్మీన్ బాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 1704867 మంది



ఓటర్లు ఉండగా, 944 ప్రాంతాలలో 1808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. వాటిలో నిజామాబాద్ జిల్లాలో 1288 పోలింగ్ స్టేషన్లు, జగిత్యాల జిల్లాలో 516 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన నాలుగు పోలింగ్ పోలింగ్ కేంద్రాలు రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని తెలిపారు. స్థానిక పోలీసు సిబ్బందితో పాటు మూడు కంపెనీల పారామిలిటరీ బలగాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయని, సీ.ఆర్.పీ.ఎఫ్ బలగాలతో ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహింపజేశామని సీ.పీ వివరించారు. ఇప్పటివరకు పాత నేరస్థులు, రౌడీ షీట్ కలిగి ఉన్న 943 మందిని బైండోవర్ చేశామని, లైసెన్సులు కలిగి ఉన్న 76 ఆయుధాలను డిపాజిట్ చేయించామని వివరించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్‌పై అకస్మిక దాడులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ విస్తృత అకస్మిక దాడులు నిర్వహించారు ఈ తనిఖీల్లో పలు రికార్డులు వసతి సౌకర్యాలు వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు సరైన పత్రాలు రికార్డులు లేనందున భూపాలపల్లి లోని సాయి నర్సింగ్ హెూమ్, వైద్యుడు సాంబయ్య. పూజిత పథమ చికిత్స వైద్యుడు జనార్ధన్ సుమలత.అరవింద్. మరియు కాటారం కేంద్రంలో అరవింద్ పథమ చికిత్స కేంద్రం వైద్యుడు శ్రీనివాసరావు. జనతా హాస్పిటల్ వైద్యుడు పై ఎన్ఎంసి చట్టం 34. 54. ప్రకారం 36 నమోదు చేశామని తెలిపారు.ఆయా చికిత్స కేంద్రాలను మందుల దుకాణాలను మూసివేయాలని సిఫారసు చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీం సభ్యులు డాక్టర్ పనగంటి శేషు మాధవ్ మాట్లాడుతూ వైద్యం ముసుగులో ఆయుర్వేదం హెూమియో అల్లోపతి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో డాక్టర్ పడగంటి శేఖర్ మాధన్ అశోక్ రెడ్డి. నరేష్. వెంకట స్వామి డాక్టర్ మానస పాల్గొని ప్రైవేట్ హాస్పిటల్ పై దాడులు నిర్వహించారు.

## ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ప్రధానమంత్రి దివ్య సన్నిధికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల గాంధేయ మార్గంలో విజ్ఞప్తి చేస్తూ రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ వరంగల్ బస్టాండ్ ఆవరణలో ఉత్తరాల కార్యక్రమాల ద్వారా సేకరిస్తున్నారు. ప్రతి రైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని, సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమములో భాగంగా వరంగల్ బస్ స్టాండ్ ఆవరణలో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ ఆడేపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని, సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని, డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు.




ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా, టు ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూఢిల్లీ-110011. చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పుర ప్రముఖులు సీనియర్ సిటిజన్స్ ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో పునర్తు శ్రీనివాస్ , ఎండి ఉస్మాన్, కిరణ్, కొత్తూరు శ్రీనివాస్, తలకోట్ల విజయకుమార్, కొలెపాక రాజు, బొట్టు స్వామి, పెసర రమేష్, కామ శెట్టి రమేష్, గోపి, సుంకా సందీప్, సునీల్ నాయక్, సుమారు 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు.

## మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. శనివారం నగరంలోని శ్రద్దానంద్ గంజ్‌లోని మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా కమల్ కిషోర్ ఇరానీ, ప్రధాన కార్యదర్శిగా జె.మల్లేష్, కోశాధికారిగా డి.రాజేంధర్‌లు ఎన్నికయ్యారు. అయితే అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా కాగా, ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీ చేయగా జె.మల్లేష్ 58 ఓట్లతో గెలుపొందారు. కోశాధికారి పదవికి ఇద్దరు పోటీ చేయగా ధాత్రిక రాజేంధర్ లు 74 ఓట్లతో విజయం సాధించారు. వీరికి ఎన్నికల నిర్వాహణ అధికారులు రమేష్ గుప్త, లాభిషెట్టి శ్రీనివాస్ లు నియామక పత్రాలు అందజేశారు. వీరి పదవి కాలం రెండేళ్లపాటు కొనసాగుతుందన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్..

- **కాంగ్రెస్ పార్టీ బుడ్డర్ ఖాన్ మాటలు నమ్మవద్దు**
- **నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని వారికి జోలికొస్తే ఖబర్దార్ అని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహక బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ , జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు , మాజి ఎమ్మెల్సీ వి.జి గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న.. ఓడ దిగిన తరవాత బోడి మల్లన్న అన్నట్లు రేవంత్ తీరు ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా అంటూ మాయమాటలు చెప్పి, ఇప్పుడు సీఎం అయ్యాక రైతుల దిక్కు కూడా చూడకుండా హైదరాబాద్ – ఢిల్లీ చక్కర్లు కొడ్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు దురాశ కు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారని, కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారని అన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ అని, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ, మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడ, 24 గంటల కరెంటు ఎక్కడ, రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు.. ప్రజలకు అబద్ధం చెప్పి.. అధికారం ఎక్కారని, ప్రజలను అరిగోస పెడుతున్నారన్నారు. వడ్లకు అదనంగా 500 బోనస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, ఇంతవరకు లేదని, స్థానికంగా ఉన్న నిజామాబాద్ ఎంపీ చేసింది శూన్యమన్నారు. ఏ ఒక్క గ్రామానికి వెళ్లి చేసిందిలేదు, సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలు గడిచిపోయింది ఇంకా రాలేదని, సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయిస్తానన్నావ్ ఇంతవరకు వూసే లేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయండి ఎండగట్టండి కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి



మరోసారి మోసపోవద్దని ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి ఇంద్ర లక్ష్మి నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు శక్కరీ కొండ కృష్ణ, ఓడెం నరసయ్య, పద్మారావు, నయీమ్ ఆఫ్షన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు ఉపసర్పంచులు, యువజన సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా..

- టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనువుతానని టిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిపి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆయన వాకర్స్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని తెలంగాణ అభివృద్ధి చెందింది కూడా కేసీఆర్ హయాంలోనే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు సొంతంగా ఏ నిర్ణయాలు తీసుకోలేరని అభివృద్ధి జరగాలంటే అది ఒక టిఆర్ఎస్ తోనే సాధ్యమని మళ్లీ తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో నన్ను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకను అవుతానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు వినోద్ కుమార్ ఉదయాన్నే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకొని అక్కడ వాకర్స్ తో మాట్లాడుతూ సరదాగా గడిపారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా చదువుకున్న గొప్ప వ్యక్తి వినోద్ కుమార్ అని అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ పార్లమ టంటు మరింత



అభివృద్ధి చెందుతుందని గతంలో వినోద్ కుమార్ ఆధ్వర్యంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని బిజెపి ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చేసింది ఏమీ లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే బురదలో వేసినట్టే అని అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతుక కావాలని అలాంటి సత్తా వినోద్ కుమార్ కు ఉన్నదని ఆయన అన్నారు. అనంతరం గ్రౌండ్ను చూసి త్వరలోనే వాకర్స్ కు ఎలాంటి ఇబ్బంది జరగకుండా గ్రౌండ్ను మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలో నడుస్తూ అందరిని పలకరిస్తూ ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట



పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్ భోగం సుగుణ వెంకటేష్ బచ్చు మాధవి శివశంకర్ ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు కడవెరుగు మమత మోహన్ సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షు డు వెంకటరెడ్డి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

- లక్ష 50 వేల రూపాయల నగదు స్వాధీనం



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చెసిన చెక్ పోస్ట్ వద్ద రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, స్టాటికల్ సర్వేలెన్సు టీం అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా సిద్దిపేటకు చెందిన పృథ్వీరాజ్ పల్సర్ ద్విచక్ర వాహనం లో 1,50,000 నగదు తీసుకు వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేసి ఆ డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అధిక మొత్తంలో డబ్బులు తీసుకువెళ్లరాదని భారీ ఎత్తున డబ్బులు తీసుకొని అట్టి డబ్బులను సీజ్ చేసి సంబంధిత శాఖ అధికారులకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లక్ష యాభై వేల రూపాయల నగదు కి సంబంధించిన ఆధారాలు అడుగగా సదరు వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోడంతో ఆ నగదు మొత్తాన్ని సీజ్ చేసి ఉన్నత అధికారులు పంపిస్తున్నట్లు ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాహనాలను పంపిస్తున్నారు.

## ఘనంగా ఏంఎస్ఆర్ వర్థంతి వేడుకలు




**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
కరీంనగర్ ముద్దుబిడ్డ స్వర్గీయ యం.సత్యనారాయణ రావు మస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై ఎమ్.ఎస్.ఆర్ మనవడు మేనేని రోహిత్ రావు తో పాటు పలువురు నాయకులతో కలిసి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,యంఎస్ఆర్ ఒక కాంగ్రెస్ సైనికునిగా కరీంనగర్ జిల్లాలో ఆయన ప్రస్థానం కొనసాగించి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అదే విధంగా ఎంపీగా, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి ఎం సత్యనారాయణ రావు , వారు ఎంతోమంది నాయకులను తయారు చేసి, ఈ జిల్లాలో ఎంతోమంది నాయకులకు, కాంగ్రెస్ పార్టీకి దశా దిశా నిర్దేశం చేసిన వ్యక్తి. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్ ఆరెపల్లి మోహన్ రోహిత్ రావు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైద్యుల అంజన్ కుమార్ రహమతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం

- హాజరు కానీ ప్రజాప్రతినిధులు..
- సభను వాయిదా వేసిన ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సభ్యులు లేకపోవడం వాయిదా పడింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రతి మూడు నెలలకోసారి జరిగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం శనివారం సభ్యుల కోరం లేక ఎంపీపీ సరిగొమ్ముల పావని -వెంకటేష్ వాయిదా వేశారు..ఇల్లందకుంట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిగోమ్ముల పావని-వెంకటేష్,ఎంపీడీవో జే. పుల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సభ నిర్వహనకు అవసరమైన ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాలేదు..కేవలం ఒకే ఒక్కడు కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ లాలూ మాత్రమే హాజరు కాగా దీనితో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి సరైన కోరం లేకపోవడంతో మళ్ళీ తేదిని ప్రకటించి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి వివిధ సమస్యలపై కులంకుశంగా చర్చించుతామని ఎంపీపీ సరిగొమ్ముల పావని -వెంకటేష్ తెలిపారు..పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య, దినసరి అవసరాలకు అవసరం అయిన నల్లాల నీళ్లు లేక




మండలప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజా సమస్యల పై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సభకు రాకుండా స్వంత పనులు చూసుకోవటం విడ్డూరంగా ఉంది. సర్పంచుల పదవి కాలం ముగియడంతో మండల సర్వసభ్య సమావేశం బోసిపోతూ కనిపించింది ఒక పక్కన అధికారులు గైరాజర్ కావడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా సమావేశానికి రాకపోవడంతో అర్ధాంతరంగా సమావేశాన్ని ఎంపీపీ వాయిదా వేయడం జరిగింది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రజా ప్రతినిధులకు కనీసం సమావేశానికి వచ్చి సమస్యల పరిష్కారం కొరకు మాట్లాడే తీరిక లేకపోవడం విచిత్రంగా ఉంది. మా సమస్యలు తీరుస్తారని ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకుంటే మా సమస్యలే మాకు ఉన్నాయి ప్రజా సమస్యలు మాకెందుకు అంటూ ప్రజా ప్రతినిధులు సమావేశాలకు హాజరు కాకపోవడం విడ్డూరంగా ఉంది.

## మచ్చలేని మహా నాయకుడు ఎమ్మెస్సార్

**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారులు మాజీ మంత్రివర్యులు మాజీ పిసిసి అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ ఎం సత్యనారాయణ రావు 3 వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెస్సార్ కి ఘన నివాళులు అర్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి బొబ్బిలి విక్టర్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ గారి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని స్థానిక సీఎస్ఐ కేతరేకల్ చర్చ్ లో నిరుపేద మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేసి రెవె. ఆర్. పాల్ కుమార్ ఎమ్మెస్సార్ ఆత్మ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుర్ర పోచయ్య, కుంభల రాజ్ కుమార్, సిరికొండ శివప్రసాద్, సత్యం, ముసర్ల రామ్ రెడ్డి, శ్రీనివాస్, దావీదు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి పిట్టల హరికృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని నిరాశ్రయులకు పేదలకు విద్యార్థులకు బాటసారులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశి పాక రాకేష్, బుర్ర హరీష్ గౌడ్, పోతర్ల దినేష్, అల్వాల లచ్చన్న, విష్ణువర్ధన్ గాలిపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.కొత్తపెల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దొంగతనేత ఎమ్మెస్సార్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు



లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారితో పాటు, యూత్ కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల వాసు, పున్నం శ్రీనివాస్ గౌడ్, యాస్వాడ కుమార్, తదితరులు పాల్గొన్నారు.కరీంనగర్ లోని స్థానిక ఎమ్మెస్సార్ భవన్లో పద్మనాయక వెలమ సంఘం నాయకులు దివంగత ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొనడం జరిగింది. జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో దివంగత నేత ఎమ్మెస్సార్,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెస్సార్ అభిమానులు పాల్గొనడం జరిగింది.

## కేవికేలో మామిడి పండ్లను మాగబెట్టుటపై అవగాహన సదస్సు

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ప్రస్తుతం ఉన్న కలుషిత ప్రపంచంలో తినే పండ్లను వివిధ రకాల రసాయనాల మధ్యన పండించి అమ్మడం జరుగుతుందనీ కె వి కే శాస్త్రవేత్త వేణుగోపాల్ అన్నారు.దీనిని గమనించని వారు వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు.దీని కారణాన ఎరువులు పురుగుమందులు అమ్మే డీలర్లకు రసాయనాలు లేని పండ్లు పండించే విధానాన్ని కే వి కే జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర ఉద్యాన విభాగ శాస్త్ర వేత్త వేణు గోపాల్, జై కిసాన్ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. మామిడి కాయల పక్వతను గుర్తించడం, కాయలు కోసే విధానన్ని వివరించారు. ఎక్కువగా వెల్డింగ్ లలో ఉపయోగించే కాల్షియం కార్బైడ్‌ను ఉపయోగించి కాయలు పండించదానికి వాడరాదనీ దీనితో



పండిస్తే కాన్సర్ కి కారకమవుతుందని తెలిపారు.అందుకోసం మార్కెట్లో దొరికే హైటెన్ కంపెని ఎన్ రైప్ ని వాడాలని ఆదేశించారు.దీని ధర తక్కువ అని పది కిలోల పచ్చి కాయలకు 6 గ్రాల ఒక పాకెట్ సరిపోతుందని తెలిపారు.దీనిని ప్రతి ఎరువుల దుకాణంలో అమ్మడం ద్వార అందరికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఏ, ఎఫ్ టి సి-కరీంనగర్ బి.చత్రునాయాక్ , కేవికే సిబ్బంది 45 మంది ఎరువుల దుకాణాల డీలర్లు, డిఏఈఎస్ఐ ప్రోగ్రాం ఇంచార్జ్ రామ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా..

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డ బండి సంజయ్
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలువురు నేతలు

**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విరుచుకుపడ్డారు. 6 గ్యారంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలకు బండి సవాల్ విసిరారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు.అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నరు. నేను మీకు సవాల్ చేస్తున్నా. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరు మహేందర్ గౌడ్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులు కుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్ లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే



సోదరుడు, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోడూరు మహేందర్ గౌడ్, మెతుకు భాస్కర్, చామనపల్లి సురేందర్ సహా పలువురు పర్టీలో చేరడం సంతోషంగా ఉంది.

## జమ్మికుంటలో ఘనంగా ఎంఎస్ఆర్ 3వ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ, మాజీ పిసిసి అధ్యక్షులు దివంగత నేత ఎం ఎం సత్యనారాయణరావు(ఎం ఎస్ ఆర్) 3 వ వర్ధంతి వేడుకలు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ బిల్డింగ్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యం.సత్యనారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎం ఎస్ ఆర్ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా, ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడనీ కొనియాడారు. పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు చేసి తెలుగుదేశం ప్రభుత్వాన్నీ గద్దె దింపి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు.అంతటి మహనీయుడు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని యువత ఎమ్మెస్సార్ ని ఆదర్శంగా తీసుకొని అతని అడుగు జాడల్లో నడువాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,దిడ్డి రాము, శ్రీపతి నరేశ్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చిన్నింటి నాగేంద్ర, మైస మహేందర్, కాగితం శ్రీనివాస్,గొట్టే ప్రభుదాస్,చిలువేరి రాజమౌళి, గుర్రపు మురళి, గడ్డం దిక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితకంటి శాస్త్ర చికిత్సలు



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్ డిస్టిక్ చైర్ పర్సన్ హంగర్ రిలీఫ్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 జి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శనివారం రోజున కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన పాదం రాజేశ్వరి సబ్బని లక్ష్మి, సర్వ సాలవ్వ,మరి ఐలవ్వ కు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి,వైస్ చైర్మన్ చిదుర సురేష్ ట్రస్ట్ మెంబర్ కొల అన్నారెడ్డీ సహకారంతో ఈరోజు వరకు 103 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. పాలు,పండ్లు, బ్రెడ్ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజుతో 103 కంటి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగినది ఆపరేషన్లు ప్రైవేటు ఆసుపత్రిలో 103 మంది చేయించుకున్నట్లయితే 15 లక్షల పైచిలుకు ఖర్చు వచ్చేది ఆ ఖర్చును నేను తగ్గించానన్న ఆనందం కలుగుతుంది ఈ అవకాశం నాకు లభించినందుకు అదృష్టంగా భావిస్తున్న ఇందుకు సహకరించిన పెద్దలకు ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేస్తున్న అన్నం పరబ్రహ్మ స్వరూపం మానవసేవే మాధవసేవ సేవే లక్ష్యం సేవే మార్గం లయన్ చింతల కిషన్ పటేల్ చైర్ పర్సన్ హంగర్ రిలీఫ్ల,యన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 జి సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్ పార్టీ

- మాజీ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
తెలంగాణ గడ్డమీద భూమి నీరు ఉన్నంతసేపు కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోరని, తెలంగాణ చరిత్రను ఎవరు తూడుపేయలేరని తెలంగాణ ప్రజల గొంతుక టిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు . శనివారం టిఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా తీగలగుట్ట పల్లెలోని తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2001లో స్థాపించారని..పార్టీ ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని.. కెసిఆర్ పోరాట పటిమ ,పట్టుదలతో పార్టీ స్థాపించిన 13 సంవత్సరాల లోపు .. కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ కార్పొరేటర్లు కుర్ర తిరుపతి గంట కళ్యాణి -శ్రీనివాస్, పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి , గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, షౌకత్ అలీ ఒడ్న ల రాజు, గంగాధర చందు, పొన్నం రాజు మోగులోజి వెంకట్ తదితరులు ఉన్నారు.

## జామ పండ్లు మాత్రమే కాదు..

### జ్యూస్‌తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయనేది అందరికీ తెలిసిందే. జామ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. జామ అనేక అవసరమైన పోషకాలతో కూడిన పండు. దీన్ని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా ఆరోగ్య సమస్యలు నయమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మిగతా పండ్లతో పోలిస్తే మార్కెట్లో చవకగా లభించే ఈ పండ్లను ఆహారంగా తీసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు, జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. జామలో కాల్షియం, ఐరన్ ఎక్కువ పరిమాణంలో లభిస్తాయి. జామ పండ్లు, జామ జ్యూస్ రూపంలో కూడా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.. జామతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జామకాయలో మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని విటమిన్లు ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. జామ పండులో విటమిన్ ఉంటాయి. జామ మెదడుకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జామ పండు నరాలకు విశ్రాంతినిస్తుంది. జామలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి ఒక సహజ యాంటి హిస్టామైన్. ఇది ఇన్ఫ్లమేటరీ ప్రక్రియలో విడుదలయ్యే హిస్టామిన్స్ అనే అణువుల మొత్తాన్ని తగ్గించడం ద్వారా శ్వాసకోశ అలెర్జీలను నియంత్రిస్తుంది. జామ పండులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలు, కండరాలను విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడే ముఖ్యమైన పోషకం. ఒత్తిడితో పోరాడే వారికి కూడా జామ పండు మంచిది. జామకాయలో రాగి ఉంటుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. థైరాయిడ్ గ్రంథి మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. రాగి హార్మోన్ల ఉత్పత్తి, శోషణకు అవసరమైన ముఖ్యమైన ఖనిజం. జామ పండులో ఫోలిక్ యాసిడ్ లేదా విటమిన్ బి9 పుష్కలంగా ఉంటుంది. శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన పోషకం. అందువల్ల గర్భిణీ స్త్రీలు తమ పిల్లలను నరాల సంబంధిత రుగ్మతల నుండి రక్షించడానికి జామ పండ్లను తరచుగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. జామలోని లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు నేరుగా కణాలకు నష్టం జరగకుండా నిరోధిస్తాయి. క్యాన్సర్ ముప్పు చాలా వరకు తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ పండు ఉత్తమమైనది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. జామలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తొలగించి చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. రోజూ జామ పండు తినడం వల్ల చర్మం వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం వస్తుంది. ఫైబర్ పెద్దప్రేగును శుభ్రపరుస్తుంది. పేగు కదలికలను సులభతరం చేస్తుంది. జామ పండులో పీచు ఎక్కువగా ఉంటుంది.

**ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నినాదం బాధ్యత వహించదు.**

## వేసవిలో డిటాక్స్ వాటర్ తాగండి...!

### ఆరోగ్యంతో పాటు అందానికి మ్యాజిక్ చేస్తుంది..!



డిటాక్స్ వాటర్ అనేది సాధారణ నీటిని మరింత శక్తివంతంగా తయారు చేయటం. ఈ డిటాక్స్ వాటర్ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. వేసవిలో ప్రతిరోజూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల మెరిసే చర్మాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగలిగే డిటాక్స్ వాటర్ రోజంతా తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య, చర్మ ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. వేసవిలో తరచూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ సులువుగా బయటకు వస్తాయి. దీని వల్ల జీర్ణశక్తి బలపడుతుంది. కాలేయం పనితీరుకు మేలు చేస్తుంది. డిటాక్స్ వాటర్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గేందుకు దొహదం చేస్తుంది. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. చర్మం మునుపటి కంటే మెరుగ్గా కనిపిస్తుంది. డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో నీటి కొరత వంటి సమస్యను దూరం చేస్తుంది. ఇది శరీరాన్ని ఎక్కువ సమయం హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది.

డిటాక్స్ వాటర్ తీసుకోవడం వల్ల పొట్ట ఎప్పుడూ శుభ్రంగా ఉంటుంది. ముఖం మీద మచ్చలు ఉంటే డిటాక్స్ వాటర్ వాటిని తొలగించేలా చేస్తుంది. శరీరంలో తాజాదనం వస్తుంది. శరీరం లోపలి నుండి శుభ్రంగా మారుతుంది. ఇందుకోసం బెర్రీలు, దోసకాయలు, నిమ్మకాయలు వంటి పండ్ల ముక్కలను నీటిలో గంటల తరబడి నానబెట్టడం ద్వారా యాంటీఆక్సిడెంట్ కంటెంట్ పెరుగుతుంది. దాని రుచిని మెరుగుపరుస్తుంది. అదనంగా, డిటాక్స్ నీటిలో ఉండే అన్ని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. డిటాక్స్ వాటర్ శరీరం, సహజ నిర్విషీకరణ ప్రక్రియకు సహాయపడుతుంది. ఇది టాక్సిన్స్‌ను తొలగించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. డిటాక్స్ నీరు తాత్కాలికంగా జీవక్రియ రేటు, కేలరీలను తగ్గిస్తుంది. అర లీటరు నీటిని తాగడం వల్ల జీవక్రియ రేటు 30శాతం పెరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. అలాగే, మంచి మూడ్ స్వింగ్స్‌కు దారితీస్తుంది. డ్రింకింగ్ డిటాక్స్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని పెంచుతుంది. శరీరం, మనస్సును నిర్జలీకరణ దుష్ప్రభావాల నుండి కాపాడుతుంది. దీంతో మెరుగైన జీర్ణక్రియకు సహకరిస్తుంది. డిటాక్స్ వాటర్ తాగడం వల్ల జీవక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణ పేగు కదలికలను ప్రోత్సహించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్యకరమైన జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది. డిటాక్స్ వాటర్‌తో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, లివర్ వంటి ముఖ్యమైన అవయవాల్లో పేరుకున్న శుభ్రపరచడంలో సహాయపడుతుంది. చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది యవ్వన ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది.

**ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నినాదం బాధ్యత వహించదు.**

## పల్లీల పకోడి చేసేద్దామిలా..

పల్లీలు: ఒక కప్పు, బియ్యపు పిండి: పావు కప్పు, శనగపిండి: పావుకప్పు, కారం: ఒక టీస్పూన్, చాట్ మసాలా: అర టీస్పూన్, గరం మసాలా: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నిమ్మరసం: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో పల్లీలు, బియ్యపు పిండి, శనగ పిండి, కారం, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుని పల్లీలకు పిండి బాగా పట్టేలా గట్టిగానే కలుపుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండితో ఉన్న పల్లీలను విడివిడిగా వేస్తూ దోరగా కాల్చుకుంటే కరకరలాడే పల్లీల పకోడి సిద్ధం.



## అవని



## వేసవిలో బీరకాయ

**బీరకాయల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వీటి గురించి అందరికీ తెలుసు. కూరగాయల్లో నీటి శాతం అధికంగా లభించే కూరగాయల్లో ఇవి కూడా ఒకటి. ఇతర కూరగాయలతో పోల్చితే బీరకాయల్లో నీటి శాతం అనేది ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారైనా బీరకాయను తినవచ్చు. బీరకాయలో శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. అదే విధంగా ఫైబర్ కూడా ఉంటుంది. బీరకాయ తింటే ఈజీగా డైజెస్ట్ అవుతుంది. ఇలాంటి బీరకాయను ఈ మండే ఎండల్లో తింటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బీరకాయను సమ్మర్‌లో తింటే చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వాటిల్లో కొన్ని ఇప్పుడు మనం తెలుసుకుందాం.**

**శరీరం హైడ్రేట్ అవుతుంది:** బీరకాయలో నీటి శాతం అనేది ఎక్కువగా లభిస్తుంది. వేసవి కాలంలో బీరకాయ తినడం వల్ల శరీరం డీ హైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. అంతే కాకుండా బీరకాయలో కూలింగ్ గుణాలు ఉన్నాయి. కాబట్టి బీరకాయ తింటే.. శరీరంలో హీట్ తగ్గి చల్లగా రీఫ్రెష్‌గా ఉంటుంది. రోజంతా హైడ్రేటింగ్‌గా ఉంచుతుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది:** వేసవి కాలంలో బీరకాయ తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. బీరకాయలో ఉండే పోషకాల కారణంగా నీరసం, అలసట దరి చేరకుండా ఉంటారు. వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది.

**బరువు నియంత్రణలో ఉంటుంది:** బీరకాయ తింటే బరువు అనేది నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలి అనుకునేవారు బీరకాయను తమ డైట్‌లో చేర్చుకోవచ్చు. ఎందుకంటే ఇందులో ఫైబర్, నీటి శాతం ఎక్కువగా ఉంటాయి. క్యాలరీలు అనేవి తక్కువగా ఉంటాయి. వీటి కారణంగా బరువు పెరగకుండా ఉంటారు.


**షుగర్ లెవల్స్ కంట్రోల్:** డయాబెటీస్ ఉన్నవారు బీరకాయ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అనేవి కంట్రోల్ అవుతాయి. కాబట్టి షుగర్ వ్యాధి ఉన్నవారు బీరకాయ తింటే చాలా మంచిది.

**చర్మం జుట్టు ఆరోగ్యం:** బీరకాయలో విటమిన్స్, మినరల్స్ మెండుగా లభిస్తాయి. కాబట్టి ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాక్నే, సన్ ట్యాన్ తొలగించి, వృద్ధాప్య ఛాయలు రాకుండా ఆపుతుంది. అదే విధంగా బీరకాయ తింటే హెయిర్ ఫాల్ సమస్య కూడా కంట్రోల్ అవుతుంది. అంతే కాకుండా జుట్టు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది.

## మార్కెట్

## టెలిగ్రామ్ డౌన్..!

### సోషల్ మీడియాలో వెల్లువెత్తిన మీమ్స్..!



ప్రముఖ సోషల్ మీడియా మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ టెలిగ్రామ్ సేవలు నిలిచిపోయాయి. మెసేజ్‌లను పంపడం, డౌన్‌లోడ్, లాగిన్ యూజర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. 6700 మందికిపై టెలిగ్రామ్ పని చేయడం లేదని ఫిర్యాదులు చేసినట్లుగా డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ తెలిపింది. ఇందులో 30శాతం యాప్ సంబంధించిన సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, లక్నో, పాట్నా, జైపూర్, అహ్మదాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లోకి వెళ్లిన తర్వాత కనెక్ట్ చేయడంలో సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. చాలా మంది యాప్‌ని అన్ ఇన్‌స్టాల్ చేసి.. రీ ఇన్‌స్టాల్ చేసినట్లు ఓ నివేదిక పేర్కొంది. భారత్‌తో పాటు ఆసియా, ఐరోపాలోని పలుచోట్ల సైతం టెలిగ్రామ్ సేవలు ప్రభావితమైనట్లుగా నివేదిక పేర్కొంది. ఇప్పటి వరకు దీనిపై టెలిగ్రామ్ స్పందించలేదు. టెలిగ్రామ్ డౌన్ కావడంతో ఎక్స్ (ట్విట్టర్)లో మీమ్స్ వెల్లువెత్తాయి.

## ఖాతాదారులకు మూడు బ్యాంకుల షాక్..

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా అనేది తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా సొమ్ము దాచుకునేందుకు బ్యాంకు ఖాతాలు ఇటీవల కాలంలో అత్యంత ప్రజాదరణ పొందాయి. అయితే చాలా మంది ప్రభుత్వ రంగ బ్యాంకులతో ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో కూడా ఖాతాలు ఉంటాయి. కానీ తాజాగా ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులు అయిన ఐసీఐసీఐ, యాక్సిస్, యస్ బ్యాంకులు సేవింగ్స్ ఖాతా నిర్వహణపై పలు రకాల చార్జీలను సవరించాయి. సవరించిన ఛార్జీల్లో కొన్ని ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రాగా మరికొన్ని మే 1, 2024 నుండి అమలులోకి వస్తాయి. చెక్ బుక్‌లు, డెబిట్ కార్డ్‌లు, నగదు లావాదేవీలు మరియు మరిన్నింటితో సహా అనేక రకాల సేవలపై ఈ చార్జీల ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలో సేవింగ్స్ ఖాతా చార్జీల గురించి వివరాలను తెలుసుకుందాం.

**ఐసీఐసీ బ్యాంక్ సేవింగ్స్ ఖాతా ఛార్జీలు....** చెక్ బుక్‌లు, ఐఎంపీఎస్ లావాదేవీలు , ఈసీఎస్/ఎన్‌ఏసీహెచ్ డెబిట్ రిటర్న్‌లు, స్టాప్ పేమెంట్ ఛార్జీలతో సహా వివిధ సేవింగ్స్ బ్యాంక్ ఖాతా సేవల కోసం ఐసీఐసీ బ్యాంక్ ఫీజులను సవరించింది. ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం ఈ మార్పులు మే 1, 2024 నుండి అమల్లోకి వస్తాయి. డెబిట్ కార్డ్ ఫీజు సంవత్సరానికి రూ. 200గా సవరించారు. అయితే ఈ చార్జీ గ్రామీణ స్థానాలకు సంవత్సరానికి రూ.99గా ఉంది. చెక్ బుక్స్ సంవత్సరానికి మొదటి 25 చెక్ లీఫ్‌లకు ఛార్జీ లేకపోయినా ఆ తర్వాత ఒక్కో లీఫ్‌కు రూ.4 చార్జీ విధించారు. డీడీ/పీఓ ఫీజు రద్దు చేశారు. అయితే డూప్లికేట్ లేదా రీవాలిడేషన్ కోసం రూ. 100గా నిర్ణయించారు. సంతకం ధృవీకరణకు రూ. 100 వసూలు చేయనున్నారు. ఈసీఎస్/ఎన్‌ఏసీహెచ్ డెబిట్ రిటర్న్‌లు: ఆర్థిక కారణాల దృష్ట్యా ఒక్కో దానికి రూ. 500గా వసూలు చేయనున్నారు. అయితే నెలకు గరిష్టంగా 3 సందర్భాల్లోనే సేవలను పొందాలి. స్టాప్ పేమెంట్ ఛార్జీలు నిర్దిష్ట చెక్ కోసం రూ. 100గా నిర్ణయించారు. అయితే కస్టమర్ కేర్ ఐవీఆర్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చేస్తే ఉచితంగా ఈ సేవను పొందవచ్చు.

యాక్సిస్ బ్యాంక్


యాక్సిస్ బ్యాంక్ పొదుపు ఖాతా టారిఫ్ నిర్మాణాన్ని అప్‌డేట్ చేసింది. ఇది పొదుపు, జీతం ఖాతాల కనీస నిల్వ అవసరాలతో పాటు నగదు లావాదేవీల పరిమితులను ప్రభావితం చేస్తుంది. యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం ఈ కొత్త ఛార్జీలు ఏప్రిల్ 1, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రాధాన్యతా పొదుపు ఖాతాల కోసం సగటు బ్యాలెన్స్ అవసరం మార్చారు. గతంలో సగటు త్రైమాసిక బ్యాలెన్స్ (ఏక్యూబీ) రూ.




2,00,000 ఉండగా దాన్ని ఇప్పుడు, రూ. 2,00,000 సగటు నెలవారీ బ్యాలెన్స్ వర్గీకరించారు. ప్రైమ్, లిబర్టీ, ప్రెస్టీజ్, ప్రయారిటీ సేవింగ్స్ ఖాతాల కోసం, ఇప్పుడు థర్డ్-పార్టీ నగదు లావాదేవీలకు నెలకు రూ. 25,000 ఉచిత పరిమితి ఉంది. ఈ పరిమితిని మించి కనీస రుసుము రూ. 150తో వెయ్యికి రూ. 10గా నిర్ణయించారు. ఉచిత నగదు లావాదేవీలు ఇలా ప్రైమ్/లిబర్టీ ఖాతాలకు మొదటి 5 లావాదేవీలు లేదా నెలకు రూ. 1.5 లక్షల వరకు ఉచితంగా ఉంటుంది. ప్రెస్టీజ్ ఖాతాలకు మొదటి 5 లావాదేవీలు లేదా నెలకు రెండు లక్షల వరకూ ఉచితంగా ఉంటుంది. ప్రయారిటీ ఖాతాలకు మొదటి 7 లావాదేవీలు లేదా నెలకు రూ. 5 లక్షల వరకు ఉచితంగా ఉంటుంది. యస్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతా ఛార్జీలు ప్రైవేట్ రంగ రుణదాత అయిన యస్ బ్యాంక్, పొదుపు ఖాతా ఛార్జీల షెడ్యూల్‌ను అప్‌డేట్ చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఈ మార్పులు మే 1, 2024 నుండి అమల్లోకి వస్తాయి. అదనంగా బ్యాంక్ కొన్ని ఖాతా రకాలను నిలిపివేసింది. సగటు నెలవారీ బ్యాలెన్స్ అవసరాలు సేవింగ్స్ ఖాతా పీఆర్‌ఓ గరిష్టంగా రూ. 50,000. నాన్-మెయింటెనెన్స్ కోసం గరిష్ట ఛార్జీ రూ. 1,000గా ఉంది. సేవింగ్స్ అకౌంట్ ప్రో ప్లస్, యస్ ఎసెన్స్, యస్ రెస్పెక్ట్ ఖాతాలకు రూ.25,000. నాన్-మెయింటెనెన్స్ కోసం గరిష్ట ఛార్జీ రూ. 750గా ఉంది.

## గూగుల్‌తో 20 ఏళ్ల బంధం..

### ఎమోషనల్ పోస్ట్ చేసిన సుందర్ పిచాయ్



ప్రముఖ సెర్చింజన్ గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సంస్థలో చేరి 20 ఏళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా గూగుల్‌తో తనకున్న బంధంపై ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 2004లో సంస్థలో ప్రొడక్ట్ మేనేజర్‌గా చేరినప్పటి నుంచి నేటి వరకూ గూగుల్‌లో తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్‌స్టాలో పోస్టు షేర్ చేసుకున్నారు. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ల నుంచి నేటి వరకు సంస్థలో ఎన్నో మార్పులు జరిగినట్లు చెప్పుకొచ్చారు. ‘2004 ఏప్రిల్ 26న గూగుల్‌లో నా తొలి రోజు ప్రారంభమైంది. ప్రొడక్ట్ మేనేజర్‌గా నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి నుండి ఇప్పటి వరకూ సంస్థలో చాలా మార్పులు జరిగాయి. సాంకేతికత, మా ఉత్పత్తులను ఉపయోగించే ప్రజల సంఖ్య.. ఇలా ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. నా జుట్టు కూడా. కానీ, ఈ గొప్ప సంస్థలో పని చేస్తుంటే నాకు కలిగే ఉత్సాహం మాత్రం మారలేదు. 20 ఏళ్లు గడిచిపోయాయి. ఇందులో భాగమైనందుకు ఇప్పటికీ నన్ను నేను అదృష్టవంతుడిగా భావిస్తున్నాను’ అని సుందర్ పిచాయ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ నుంచి తనకు అందిన తీపి గుర్తులను షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన సుందర్ పిచాయ్.. 2004లో గూగుల్‌లోకి అడుగుపెట్టారు. ఓ సాధారణ ఉద్యోగిగా గూగుల్‌లోకి అడుగుపెట్టిన ఆయన సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. అంచెలంచలుగా ఎదుగుతూ.. సీఈవో పదవికి చేపట్టారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ ఆయన ఆలోచనల నుంచి పుట్టుకొచ్చినవే. ఆ కష్టానికి ప్రతిఫలంగా 2015లో ఆయనకు సీఈవో పదవి దక్కింది.

## విశాఖ నుంచి మలేషియాకు డైరెక్ట్ ఫ్లైట్.. ఈ ఒక్క విమానంతో 12 దేశాలకు కనెక్టివిటీ..

విశాఖ నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే సింగపూర్, థాయ్ లాండ్‌లకు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. పూర్తి అక్యుపెన్సీ?తో అవి నడుస్తూ ఉన్నాయి. దీంతో మరికొన్ని అంతర్జాతీయ డెస్టినేషన్?లకు సర్వీసులు నడిపేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. అందులో భాగంగానే తాజాగా కౌలాలంపూర్?కు శుక్రవారం నుంచి అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభం అయ్యాయి. తొలి విమానం 100 శాతం ఆక్యుపెన్సీతో ప్రారంభం కావడం విశేషం. థాయ్ ఎయిర్ ఏషియా ద్వారా మలేషియాకు ఈ కొత్త అంతర్జాతీయ విమానం ప్రారంభం అయింది. శుక్రవారం విశాఖపట్నం నుంచి థాయ్ ఎయిర్ ఏషియా ద్వారా మలేసియాకు అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ విమానాల రాక పోకలతో అనేక లాభాలు ఉంటాయన్నారు. పర్యాటకంగా, పారిశ్రామికంగా, సర్వీస్ సెక్టార్ రంగాలు అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు పెరిగి తద్వారా తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. టైమింగ్స్ ఇలా.. కౌలాలంపూర్ నుంచి రాత్రి 9:30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకునే ఈ విమానం, తిరిగి 10 గంటలకు బయలుదేరి శనివారం తెల్లవారుజాము 4:20 గంటలకు కౌలాలంపూర్ చేరుతుంది. ఈ ఒక్క విమానంతో ఎన్ని దేశాలకు కనెక్టివిటీ తెలుసా? ఈ సర్వీసుతో కంబోడియా, చైనా, హాంకాంగ్, ఇండోనేసియా, జపాన్, లావోస్, మకావ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్, వియత్నాం, ఆస్ట్రేలియా దేశాలకు వెళ్లే వారికి ఉపయుక్తంగా ఉండనుంది. పర్యాటకులు వీసా ఆన్ అరైవల్ సౌకర్యంతో కౌలాలంపూర్ను సందర్శించే అవకాశం ఉంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వినాశ్రయ వర్గాలు కోరుతున్నాయి.



## పేదింటి యువతి పెళ్లికి ఆర్ష ఫౌండేషన్ చేయూత..!



**గోదావరిఖని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
గోదావరిఖని 30 వ డివిజన్ నిరుపేద కుటుంబానికి చెందిన చిలుముల శాంత, రాయమల్లు అమ్మాయి పెళ్ళికి అండగా ఉంటామని ముందుకు వచ్చిన ఆర్ష ఫౌండేషన్ అభ్యర్థన మేరకు హైదరాబాద్ కేంద్రంగా పలు స్వచ్ఛంద సేవలు చేస్తున్న పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ సంస్థ వారు ముందుకు వచ్చారు. అమ్మాయి పెళ్ళికి ఒక 25000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ నిరుపేద కుటుంబ వివాహానికి సహాయం అందించిన మహేష్ కుటుంబ సభ్యులు - కౌసల్య అండ్ అగస్త్య కి ఆర్ష ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమం ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. దయానంద్ గాంధీ నేతృతవంలో జరిగిన ఈ వివాహానికి సహాయం కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ సర్వేష్, ప్రవీణ్ సంతోష్ హర్ష స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు షేక్ హస్రత్ పాషా అండ్ బూడిద హర్ష పాల్గొన్నారు.

## ఇంటింటికి పోల్ చిట్టీలు పంపిణీ ప్రారంభం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి,బొంత కుంట ప ల్లి గ్రామాలలో ఇంటింటికి పోల్ చిట్టీలు పంపిణీ ప్రారంభించినట్టు సెక్టార్ ఆఫీసర్ ఫయాజ్ అలీ తెలియజేశారు. ఈ మేరకు మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల పరిధిలోని 54895 పోల్ చిట్టీ లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, ప్రతి గ్రామం లో బిఎల్వోలు పంపిణీ చేయడం జరుగుతుంద ని అన్నారు. మే 13 న జరిగే పెద్దపల్లి లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని మండలంలోని 6 2 మంది బి ఎల్ వో లు 42 పోలింగ్ కేంద్రాల ప రిధి లోని ఓటరు జాబితాలో పేర్లు ఉన్న ప్రతి ఒ క్కరికి ఇంటింటికి తిరుగుతూ పోల్ చిట్టీ లు పం పిణీ చేస్తూ ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకో వాలని సూచించారు.

## మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**




పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగలంతా ఏకమై మనకు హామీలు ఇచ్చి మోసం చేసిన పార్టీల కు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి కొంకటి లింగమూర్తి మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగ రిజర్వేషన్ చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు ఓట్లు వేయించుకున్నారే తప్ప హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రధాని మోడీ మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే మాదిగ రిజర్వేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీ ఉషా మెహర కమిషన్ వేసి కమిషన్ రిపోర్ట్ మాదిగ ఉపకులాలకు అనుకూలంగా ఇచ్చిన కాంగ్రెస్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉప కులాలను మోసం చేశారని ఆయన వాపోయారు. బిఆర్ఎస్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. కాబట్టి దళితులను మోసం చేసిన పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీకి సపోర్ట్ చేయడం హాస్యాస్పదమన్నారు.

## మంథని వాసికి అరుదైన గౌరవం
### -ఎస్వీఆర్ వెంకటేష్‌కు గౌరవ డాక్టరేట్




**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
మంథని పట్టణానికి చెందిన వేల్పుల వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది. శనివారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, నైజీరియా వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. తమిళనాడు ఊటీలోని గేమ్ పార్క్ గ్రాండ్ హోటల్లో డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోపికృష్ణన్ పాల్గొన్నారు. సీనియర్ రేడియాలజిస్ట్, కల్పవృక్షం ట్రస్ట్ ఫౌండర్ భానుప్రియ ఘనంగా సత్కరించి డాక్టరేట్లను అందించారు. సామాజిక సేవ, భక్తి గీతాలు, సొంత రచనలతో పాటలు రాయడం, పాడడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు సంతోషంగా ఉందని వెంకటేష్ తెలిపారు. డాక్టరేట్ మరింత బాధ్యత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ వెంకటేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మంథని పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు

## విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివితే ప్రతిభను సాధిస్తారు
### -జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి

**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**




విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ప్రతిభ ను సాధిస్తారని కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి వం గల తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు పెద్ద పల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలప ల్లి గ్రామపరిధిలోని రెడ్డిపంక్షన్ హాల్లో శ్రీరాంపూ ర్,పెగడపల్లిలోని క్రిసెంట్ఉన్నత పాఠశాలల వా ర్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ జ డ్.పి.టీ.సి వంగలతిరుపతి రెడ్డి,క్రిసెంట్ పాఠశా ల కరస్పాండెంట్ సయ్యద్వాజహతుల్ల ఆయా జ్,సి.ఇ. ఒ సయ్యద్ తాహిబిలాల్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ప్రతిభను సాధి స్తారని,ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వె లికితీసేందుకె ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమా లు నిర్వహిస్తున్నామనితెలిపారు. ఈకార్యక్రమం లో విద్యార్థులు నృత్యాలు,సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి అబ్బురపరిచారు. ఈ కార్య క్రమంలో శ్రీరాంపూర్ ఉపసర్పంచ్ కరుణాకర్ రా వు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్,ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే

- ఆరు గ్యారెంటీలు అమలుపై నాయకులను నిలదీయాలే
- అధికారం కోసమే పథకాలను అమలు చేస్తామంటాండ్లు
- ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు పెట్టిన కేసీఆర్
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
నాటి నుంచి నేటి వరకు అబద్ధాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారము ముత్తారం మండలం రామకృష్టాపూర్, సీతంపల్లి గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేశారని, మహాలక్ష్మి పేరున నెలకు రూ.2500ఇస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికైనా అందించారా అని ఆయన ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ప్రజాసేవ, అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆశీర్వించి ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జక్కుల ముత్తయ్య మండల అధ్యక్షుడు పొత్తిరెడ్డి కిషన్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ మాజీ సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్ రైతుబంధు సమితి అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటి నాగరాజు యూత్ అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంటవిజయరమణారావుస్పష్టంచేశారు. ఈ మేరకు శనివారం సుల్తానాబాద్ మండలం నారా యణపూర్,కొదురుపాక,దేవునిపల్లి తోపాటు ఎ లిగేడు మండలం రాములపల్లి గ్రామాలల్లో ఉపా ధి హామీ కూలీలకు,గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్ల మెంట్ కాంగ్రెస్పార్టీ ఎంపీ అభ్యర్థిగడ్డం వంశీ కృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పదేళ్లు అధికారంలో ఉన్న కేంద్రంలోని బీ జేపీ,రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజ ల ను మోసం చేశాయని విమర్శించారు. అసెంబ్లీ ఎ న్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్నారు. గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయా లని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మినుపా ల ప్రకాష్ రావు,చిలుక సతీష్,సాయిరి మహేం దర్,దామోదర రావు,సాగర్ రావు,పన్నాల రా ములు,వెంకటేశ్వర్రావు,సామరాజేశ్వర్ రెడ్డి,సా గర్ రావు,కొండల్ రావు,మండల రమేష్,దుగ్యా ల సంతోష్ రావు,పన్నాల రాములు,మాధవ రా వు, శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్త లు,ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్ )**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ 23వ దినోత్సవం సందర్భంగా అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే వీఠల్ లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యత

- మహిళా సాధికారత ఫైనాన్సియల్ లిటరసీ ఎస్.సంధ్య



**గోదావరిఖని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్సి యల్ లిటరసీ ఎస్.సంధ్య ఉపాధి కూలీలకు పిలుపుని చ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంబసం త్ నగర్ గ్రామంలో జిల్లా మహి ళా సాధికారత ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ ఏస్.సంధ్య మహిళలకు అర్దికద్రవయోల్బణం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సాధి కారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని,మహిళా చట్టాలు, అదేవిధంగా మహిళల పైన జరుగుతున్న అన్యాయాలు, బాలికల చదువు,మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె మహిళలకు వివరించారు. ఆర్థిక అక్షరా స్యతోనే చైతన్యం కలుగుతుం దని,వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్,పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థంచేసుకో నీ,సమర్థవంతంగా ఉపయో గించుకోవలని సూచించారు. ఈ కార్యక్రమం లో మహిళలను ఉద్దేశించి ఆర్థిక ద్రవయోల్బణం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ రకాల లోన్స్,అగ్రికల్చర్ లోన్స్, గురించి తెలిపారు. అదేవిధంగా బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ సీనియర్ సిటిజన్స్ గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెక్రటరీ సెక్రటరీ ఎం నరేష్,ఫీల్డ్ అసి స్టెంట్ టి స్వప్న ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ పర్యటన



**మంచిర్యాల టౌన్ ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పట్టణంలో కాలేజీ రోడ్డు సమీపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ను ఎన్నికల అబ్జర్వర్ పాటు మంచిర్యాల జిల్లా పాలనాధికారి సంతోష్ తో కలిసి స్ట్రాంగ్ రూమ్ యొక్క భద్రత పోలీస్ పహారా గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు చేసిన సూచనలు ఫిర్యాదుల గురించి పాలనాధికారి దగ్గర నుండి సమాచారం తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలు మరియు వివి ప్యాట్ల పనితీరు గమనించారు, పార్లమెంటు ఎలక్షన్లో భాగంగా ఓటర్ నమోదు గురించి సమాచారం అందించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఎలక్షన్ విధుల్లో పాల్గొనే అధికారుల యొక్క పనితీరును వారికి నిర్వహించే ట్రైనింగ్లు ఇతరత్రా సమస్యల గురించి ఆరా తీశారు. ఎలక్షన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాలజిల్లా పాలనాధికారి సంతోష్ కు ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి వడాల రాములు మంచిర్యాల మండల తహసిల్దార్ రమేష్ వారితో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ్ పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భ జల మట్టం పెరగడానికి ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించాలి..!

- రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్




**గోదావరిఖని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):**
భూగర్భ జల మట్టం పెరగడానికి ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు క్షీణించి పోయి ప్రమాద స్థాయి చేరుకోకముందే అప్రమత్తం కావాలని ఆయన కోరారు. ఇంకుడు గుంత నిర్మించుకోవడం వలన వ్యర్థమైన నీరు భూమి లోకి ఇంకి పరిసరాలు కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. మరో కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పాత ఇంకుడు గుంతలను పునరుద్దరిస్తుండడంతో పాటు వాన నీటి సంరక్షణ కొరకు మరికొన్ని చోట్ల సామూహిక ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన పురపాలక చట్టం %-% 2019 ప్రకారం ఇంకుడు గుంత నిర్మాణం చేసేలా ఇంటి ప్లాన్ ఉంటేనే భవన నిర్మాణ అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలలో ఇంకుడు గుంత ఉంటేనే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకుడుగుంత ఉన్న ఇండ్లు , అపార్ట్మెంట్లు , ఆసుపత్రులు, పాటశాలలు మొదలైన భవనాలను జియో టాగింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వంత ఇల్లు ఉన్న మున్సిపల్ సిబ్బంది తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అన్నారు. అలాగే ప్రస్తుత నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీరు వృధా చేయకుండా పొదుపుగా వాడాలని కోరారు. సొంత బోర్లు, బావులు ఉన్నవారు కూడా పైపుల ద్వారా ఇంటి ముందు వాకిళ్ళు , రోడ్లుపై అధిక నీరు వృధా చేయకుండా బకెట్ లతో చల్లుతూ పొదుపుగా వాడాలని కోరారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ వేణుగోపాలచారి ని బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను గెలిపించడానికి పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా నాయకులు,కార్యకర్తలతో నిర్వహించాల్సిన వ్యూహ రచనలపై పలు సూచనలు చేశారు. ఆయనను కలిసిన వారిలో బెల్లంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దర్ని సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్,నాయకులు మతమారి సత్తిబాబు,అమానుల్లా ఖాన్,కాసర్ల యాదగిరి,జావిద్ ఖాన్,కిషన్,అంకం శంకర్,కేశవేని ఐలు,సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దపల్లి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా మొదలై రాష్ట్రం సాధించి , ఆ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కెసిఆర్ కృషి మరువలేనిది అన్నారు. తెలంగాణ చరిత్రను తెలంగాణ జాతిపిత కేసీఆర్ చేసిన పనులను మరుగున పడేలా చేద్దాం అనుకునే మరుగుజ్జులకు అది జరగని పని అని విమర్శించారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం ఎంత దూరమైనా వెళ్తా అని చావు నోట్ల తలైన పెడతా అని సవాల్ చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి కేసిఆర్ అని కొనియాడారు. నాటి యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించిన వ్యక్తి కేసిఆర్ ఎంతమంది అవాక్కులు చవాక్కులు పేలిన మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లలో టిఆర్ఎస్ సత్తా చాటాలని ఈ సందర్భంగా శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని తెలంగాణ గొంతుకను ఢిల్లీలో వినిపించే ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీలం ప్రచారం వేడుక ప్రాకారం



- అక్బర్ పేట- భూంపల్లిలో రోడ్ షో
- భారీగా పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు
- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

**హైదరాబాద్ ఏప్రిల్ 27, (నినాదం న్యూస్):** దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట- భూంపల్లిలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం ధూమ్.. ధామ్ గా జరిగింది. మిరుదొడ్డి మండలం నుంచి బయలుదేరిన ఆయనకు అక్బర్ పేట- భూంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భూంపల్లి వరకు భారీ వాహనాలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. దీంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. మండల అధ్యక్షులు బాల నర్సయ్య గౌడ్, బ్లాక్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్, కోనపురం బాలు, ఎంపిటిసి అబ్బుల ఉమారాణి, బొమ్మెర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు...** దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ద్వారానే మేలు జరుగుతుందని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్బర్ పేట- భూంపల్లి కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజానీకానికి ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఇందిరా హాయంలోనే ఈ మెదక్ ప్రాంతం అభివృద్ధి జరిగిందని తెలిపారు. పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీగా కొనసాగుతున్న వెంకటరామిరెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీకి దిగిన ఆయన ఇప్పుడు ట్రస్ట్ ఏర్పాటు సేవ చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. తాను ఎల్లవేళలా జనంలోనే ఉంటూ మానవత్వంతో సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నానని తెలిపారు. ఎంపీ ఎన్నికలలో తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని మెదక్ ప్రజలను కోరారు.



## ముస్లిం రిజర్వేషన్‌ల పైన బిజెపి అబద్ధపు ప్రచారం

**కరీంనగర్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఏండి తాజోద్దీన్**



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** నగరంలోని 54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికల సమావేశంలోజిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజోద్దీన్ మాట్లాడుతూ, పదేళ్లు చేసిందేమి లేక ఓటమి అంచుల్లో ఉన్న మోడీ ఉత్తరదిన ప్రజా ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తుండటం తో కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడితే ఓట్లు రాలుతాయి ఏమోనాని బ్రాహ్మపడుతున్నాడు అందులో భాగంగా రాజస్థాన్ లో జరిగిన ఓ ర్యాలీలో బాధ్యతరహిత్యం గా మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ ల గురించి అబద్ధాలు ప్రచారం చెయ్యడం జరిగింది వాస్తవానికి ముస్లిం సమాజం లో 60శాతం వివిధ వృత్తుల పైన ఆధారపడ్డారు.విద్య పరంగా ,ఆర్థికంగా మరియు సామజికంగా ల కంటే వెనకబడి ఉన్నా కారణంగా 1960 నుండి వీరికి వెనకబడిన వర్గాల్లో చేర్చాలని డిమాండ్ ఉంది.అంతకు ముందు 1936 నుండి పాస్మాందా ముస్లిం లతో పాటు 96 కులాలు %౦౩% రిజర్వేషన్ లు పొందేవి 1950 లో పాస్మాందా ముస్లిం తెగలను తొలగించడం జరిగింది 1994 లో ఆగస్టు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డీ పేద ముస్లిం తెగల ను ఓబీసీ జాబితా లో చేర్చుతు జిఓ చేశారు. కానీ అమలుకు కాలేదు ముస్లిం లలో ఉన్న వెనకబాటు ను గుర్తించేందుకు జస్టిస్ పుట్టు స్వామి కమిషన్ వెయ్యడం జరిగింది.కమిషన్ నివేదిక 2003లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కు సమర్పించింది కానీ ఆ నివేదిక బహిర్గతం చెయ్యలేదు,2004 లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది వై స్ రాజశేఖరరెడ్డి మేనిపెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేస్తూ నవంబర్ 2004 లో జస్టిస్ సుబ్రహ్మణ్యం కమిషన్ ను పునర్నిర్మించింది అన్నారు.ఈ కార్యక్రమంలో సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ కలిమోద్దీన్,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ నూరుద్దీన్,సంచార ముస్లిం జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్,సంచార ముస్లిం జిల్లా యూత్ ప్రెసిడెంట్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అలీ పాషా,కొత్తపల్లి మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఇమామ్,మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్,వాజీద్, జమీర్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం, స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన ఐఎఎస్ అధికారి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు సభ సాధారణ ఎన్నికలలో భాగంగా శనివారం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ఐఎఎస్ అధికారి రవీష్ గుప్తా,బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఈవిఎం మిషిన్ ల స్ట్రాంగ్ రూం లను, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌ను శనివారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా బెల్లంపల్లి మండలంలోని 14 పోలింగ్ స్టేషన్ లైన 50,51 (సి ఎస్ ఐ పాఠశాల),60,61,62,63 (బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల),73,74,75,76 (యువ సంఘటన ఉన్నత పాఠశాల), 98,99,100,101(జడ్‌పిఎస్ఎస్ బజార్ ఏరియా)లను ఆయన సందర్శించారు.ఆయన వెంట బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి రాహుల్, ఎసిపి రవి కుమార్, తహసీల్దార్ కెవై ప్రసాద్, సిఐ దేవయ్య, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ షేక్ హమీద్ అహ్మద్, నాయబ్ తహసీల్దార్ వి వి ఆర్ కె డి ప్రసాద్ తదితరులు పాల్గొనారు.

# పొన్నం తిట్లను దీవెనలుగా భావిస్తా

- ఓటుకు రూ.వెయ్యి ఇచ్చి గెలవాలని కాంగ్రెస్ యత్నం
- నా లేఖలవల్లే నిధులొచ్చాయని డబ్బా కొట్టుకునే వినోద్ చేసింది శూన్యం
- కేసీఆర్ అనే నాణేనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బొమ్మ, బొరుసులాంటోళ్లు
- చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి పన్నా ప్రముఖ్ ల భేటీలో బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతామనే భయంతోనే మంత్రి పొన్నం ప్రభాకర్ తనను వెధవ అంటూ దూషిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. పొన్నం తిట్లు దీవెనలుగా భావిస్తున్నానని చెప్పారు. పొన్నం వెధవ అంటే తన దృష్టిలో 'వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు అని అర్థమని చెప్పారు. ఓడిపోతామని తెలిసి ఓటుకు రూ.వెయ్యి ఇచ్చి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాలతోపాటు గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన ద్రోహాన్ని వివరించి బీజేపీకి ఓటేయించాలని కోరారు. దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలంతా తమ తమ పోలింగ్ బూత్ ల పరిధిలోని తటస్థ ఓటర్లతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను కలిసి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఇంటింటికీ పార్టీ పన్నా ప్రముఖ్ లు పోలింగ్ తేదీ నాటికి ప్రతి ఇంటికీ 5 సార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించడంతోపాటు తమ తమ పోలింగ్ బూత్ పరిధిలో 100 శాతం పోలింగ్ జరిగేలా క్రుషి చేయాలని సూచించారు. నూటికి నూరుశాతం ఓట్లు వేయించే పోలింగ్ బూత్ బాధ్యులను తాను స్వయంగా అభినందించడంతోపాటు సన్మానిస్తానని చెప్పారు. ఈరోజు మధ్యాహ్నం బోయినిపల్లి మండలానికి వచ్చిన బండి సంజయ్ మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభతో కలిసి పార్టీ పన్నా ప్రముఖుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.దేశమంతా నరేంద్ర మోదీ గాలి వీస్తున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలంతా తమ తమ పోలింగ్ బూత్ ల పరిధిలోని తటస్థ ఓటర్లతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను కలిసి ఓట్లు అభ్యర్థించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. ఎన్నికల నాటికి ప్రతి కార్యకర్త ఇంటింటికీ మూడు సార్లు వెళ్లి ఎన్నికల ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా అత్యధిక మెజారిటీతో గెలవడం ద్వారా కరీంనగర్ ప్రజా తీర్పును దేశానికి చాటి చెప్పి చరిత్ర స్రుష్టిద్దామని చెప్పారు. ఏ ఎంపీపైనా లేనన్ని కేసులు నాపై పెట్టినా వెనుకంజ వేయకుండా ఫాంహౌజ్ లో ఉన్న కేసీఆర్ ను గల్లాపట్టి ధర్నా చౌక్ కు గుంజుకొచ్చిన. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నన్ను రెండు సార్లు జైలుకు పంపినా కేసీఆర్ గద్దె దిగే వరకు పోరాడిన చరిత్ర నాది కాబట్టి వాస్తవాలు ప్రజలకు వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు.

## ప్రేమబంధానికి శృతి గుడ్‌బై



అగ్ర కథానాయిక శృతిహాసన్ తన ప్రేమబంధానికి గుడ్‌బై చెప్పిందా? అంటే ఔననే అంటున్నాయి ముంబయి సినీ వర్గాలు. డూడుల్ ఆర్టిస్టు శాంతను హజారికాతో ఈ భామ కొంతకాలంగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. తన లవ్‌గ్ల÷ర్‌పై శృతిహాసన్ బహిరంగంగా ఎప్పుడూ స్పందించనప్పటికీ.. ప్రియుడితో తీయించుకున్న ఫొటోలను తరచుగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసేది. ఈ జంట ముంబయిలో సహజీవనం సాగిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ జంట విడిపోయినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయారని, పరస్పర అంగీకారంతోనే తమ బంధానికి గుడ్‌బై చెప్పుకున్నారని వార్తలొస్తున్నాయి. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఈ ప్రేమజంట సోషల్‌మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో అయ్యారు. 'ఈ ప్రయాణంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. ఇతరులనూ అర్థం చేసుకున్నా' అంటూ శృతిహాసన్ పెట్టిన పోస్ట్ కూడా వారి బ్రేకప్‌ను నిర్ధారిస్తున్నదని అమె అభిమానులు అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజానిజాలేమిటో తెలియాలంటే ప్రేమికులిద్దరిలో ఎవరో ఒకరు స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు. ఇక కెరీర్‌పరంగా శృతిహాసన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నది. ప్రస్తుతం డెకాయిట్, చెన్నై స్టోరీ చిత్రాల్లో శృతిహాసన్ నటిస్తున్నది.

## రామాయణంపై నెటిజన్ల అత్యుత్సాహం




నినాదం సినిమా

ఆలూలేదు..చూలూ లేదన్న సామెత లాగా ఇప్పుడు రామాయణం సినిమా కథ నడిపించేస్తున్నారు. రణబీర్‌కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'రామాయణ' సినిమా షూటింగ్ ఇటీవలే ముంబయిలో మొదలైందన్న విషయం నిర్మాతలకే తెలియదు. కానీ షూటింగ్ ప్రారంభం అయినట్లు సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నారు. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణాసురుడి పాత్రను కన్నడ అగ్ర హీరో యష్ పోషిస్తున్నారు. నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలున్నాయి. ఇదిలావుండగా రావణుడి పాత్ర కోసం యష్ ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తున్నట్లు తెలిసింది.

కాస్త భారీకాయంతో కనిపించేందుకు ఆయన 20 కిలోల బరువు పెరగాలని నిర్ణయించుకున్నారట. ఇప్పటికే ఈ దిశగా ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారని అంటున్నారు. ప్రస్తుతం యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఇది పూర్తయిన తర్వాతే ఆయన 'రామాయణ' సెట్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ప్రస్తుతం ముంబయిలో వేసిన అయోధ్య సెట్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. సాయిపల్లవి జూన్‌లో షూటింగ్‌లో జాయిన్ కానుంది.

## పుష్పలో ముందు సుహాస్‌ను అనుకున్నా

### మనసులో మాట చెప్పిన సుకుమార్



అల్లు అర్జున్ హీరోగా తాను తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ మూవీ 'పుష్ప' లోని ఫ్రెండ్ క్యారెక్టర్‌కు ముందుగా సుహాస్‌ని అనుకున్నామని దర్శకుడు సుకుమార్ తెలిపారు. 'ప్రసన్నవదనం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై, ఈ ఆసక్తికర విషయం పంచుకున్నారు. సుహాస్ హీరోగా అర్జున్ వై.కె. తెరకెక్కించిన చిత్రమిది. పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్ హీరోయిన్లు. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం హైదరాబాద్‌లో ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించింది. సతీసమేతంగా సుకుమార్, మరో దర్శకుడు బుచ్చిబాబు హాజరయ్యారు.

'సుహాస్.. నువ్వంటే నాకు, అల్లు అర్జున్‌కు ఇష్టం. నీ ఎదుగుదల చూస్తున్నాం. 'పుష్ప'లోని హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ కేశవగా ముందు నిన్నే అనుకున్నాం. కానీ, అప్పటికే హీరోగా చేస్తున్న నిన్ను ఆ రోల్‌కి ఎంపిక చేయడం బాగోద నిపించింది. నాని నటన నాకు బాగా ఇష్టం. సుహాస్.. ఫ్యూచర్ నానిలా అనిపిస్తున్నాడు. సహజ నటు డు నాని కాబట్టి సుహాస్‌ని మట్టి నటుడు అనాలేమో. అంతగా ఆయా పాత్రల్లో ఇమిడిపోతాడు. ఈ సినిమాలో రాశీసింగ్, పాయల్ రాధాకృష్ణ చక్కగా నటించారు' అని ప్రశంసించారు. తన వద్ద అసిస్టెం ట్‌గా పనిచేసిన అర్జున్ గురించి మాట్లాడుతూ.. నేను 'జగడం' సినిమా రూపొందిస్తున్న సమయంలో అర్జున్ నన్ను కలిశాడు. 'మీ 'ఆర్య' చిత్రం నాకు బాగా నచ్చింది సర్. మీ వద్ద పని చేయాల నుకుంటున్నా' అని అన్నాడు. టీమ్‌లో జాయిన్ చేసుకున్నా. చాలా అమాయకుడు. కానీ, లాజిక్ ఉన్నవాడు. అర్జున్, మరో అసిస్టెంట్ తోట శ్రీనుతో కలిసి 23 రోజుల్లో '100శాతం లవ్' స్టోరీ రాశా. అప్పటి నుంచి నా ప్రతి సినిమాకి వీరిద్దరు పనిచేశారు. వీళ్లతోపాటు ఒక్కో చిత్రానికి ఒక్కొక్కరు యాడ్ అవుతూ ఉండేవారు. అర్జున్ బిజీగా ఉండడంతో నేను లాజిక్ ఉన్న సినిమాలను మానేశా. అర్జున్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. థియేటర్‌కు వెళ్లి సినిమా చూడండి.. నా అర్జున్‌ని సపోర్ట్ చేయండి' అని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.

## హాలీవుడ్‌లోనూ అవే కష్టాలు: ప్రియాంక



బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే హాలీవుడ్‌లో స్థిరపడ్డారు ప్రియాంక చోప్రా. అక్కడకు వెళ్లిన తొలినాళ్లలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అక్కడి వారెవరూ కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. 'భారత్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్ ప్రముఖ మ్యాగజైన్‌ల కవర్‌పై నా ఫొటో ఆరుసార్లు వచ్చింది. విదేశాలకు వచ్చాక ఎవ్వరూ కనీసం నాతో ఒక మీటింగ్ కూడా నిర్వహించలేదు. ఎన్నో ఎదురుదెబ్బలు, తిరస్కరణలు అనుభవించాను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మౌనంగా నాపని నేను చేశాను. అదే ఈరోజు హాలీవుడ్‌లోనూ నాకు గుర్తింపు రావడానికి కారణమైంది. భారత్ నుంచి ఇక్కడకు రాగానే ఎంతో భయపడ్డాను. నాకు తెలియని పరిశ్రమ, పలకరించేవారు ఎవ్వరూ లేరు. ఒక్కోసారి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న భావన మనసును కుంగదీసేది. అయినా ధైర్యంగా ముందుకు సాగాను' అని చెప్పారు. గతంలో ప్రియాంక ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ.. బాలీవుడ్ లోని రాజకీయాలకు విసిగిపోవడం వల్లే హాలీవుడ్ లో స్థిరపడ్డాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'హిందీ చలన చిత్ర పరిశ్రమలో నన్ను ఓ మూలకు తోసేశారు. ఎవరూ నాకు అవకాశాలు ఇవ్వట్లేదు. పలువురితో విభేదాలు ఏర్పడ్డాయి. అక్కడ రాజకీ యాలు ఉంటాయి. వాటితో నేను విసిగిపోయా. అందుకే బాలీవుడ్ నుంచి బ్రేక్ తీసుకోవాలనిపించింది. అలా అమెరికా వచ్చేశా' అని చెప్పారు. ఇటీవల తన భర్తతో కలిసి 'లవ్ అగైన్' తో అలరిం చిన ప్రియాంక.. 'హెడ్ ఆఫ్ స్టేట్' అనే యాక్షన్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే త్వరలో విడుదల కానున్న 'టైగర్' అనే డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అందిస్తున్నారు.



## ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యం అన్న సమంత

స్టార్ హీరోయిన్ సమంత తాజాగా తన అభిమానుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం చిన్న విషయం కాదని చెప్పుకొచ్చింది. తన మాటను గౌరవించే అభిమానులు ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇక తన అభిమానుల్లో చాలామందికి వినోదం, ఫ్యాషన్, మేకప్‌పై ఆసక్తి ఎక్కువ ఉంటుందని పేర్కొంది. వారిని చూసి ఎన్నో విషయాలపై తన అభిప్రాయాన్ని మార్చుకు న్నానని, కొత్త అంశాలపై అవగాహన వచ్చినట్లు తెలిపింది. తన మాటలు కొద్దిమందిపై ప్రభావం చూపినా తనకు ఆనందమేనని పేర్కొంది. వీటి ద్వారా కొంతమంది లో అయినా మార్పు తీసుకురాగలిగితే అంతకు మించి తానేం కోరుకోను అంటూ చెప్పుకొచ్చింది. ఇక తన మనసుకు నచ్చిందే చేస్తానని సమంత ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదా.. కాదా, అని ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తానని తెలిపింది. మానసికంగా ప్రశాంతంగా లేకపోతే శారీరకంగా కూడా ఫిట్‌గా ఉండలేదని పేర్కొంది. అందుకే తానెప్పుడూ మెంటల్ హెల్త్‌కు ప్రాధాన్యత నిస్తానని వెల్లడించింది. అందుకోసం అవసరమైన వ్యాయామాలు కూడా చేస్తుంటానని వివరించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741